



# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 24-12-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 101 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## బుద్ధి గడ్డి తిన్నాది

- దాణా కుంభకోణం కేసులో సంచలన తీర్పు
- లాలూ సహా 15మంది దోషులు
- మాజీ ముఖ్యమంత్రి సహా మరో ఐదుగురు నిర్దోషులు
- ప్రస్తుతం రాంచీ జైలుకు లాలూ తరలింపు
- జనవరి 3న న్యాయస్థానం శిక్ష ఖరారు



రాంచీ: బిహార్‌లో రెండు దశాబ్దాల క్రితం వెలుగు చూసిన దాణా కుంభకోణం కేసులో రాంచీ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం శనివారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులైన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో పాటు మరో 15 మందిని దోషులుగా తేల్చింది. అలాగే, బిహార్ మాజీ ముఖ్యమంత్రి జగన్నాథమిశ్రా సహా మరో ఐదుగర్ని నిర్దోషులుగా ప్రకటించింది. దోషులకు జనవరి 3న న్యాయస్థానం శిక్షలు ఖరారు చేయనుంది.

1991 నుంచి 1997 మధ్య లాలూ ప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఈ దాణా కుంభకోణం 1997లో వెలుగులోకి వచ్చింది. పశువుల దాణా కొనుగోళ్ల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపణలు రావడంతో లాలూ సహా మరికొందరిపై కేసు నమోదైంది. దీంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి.. తన భార్య రబీ దేవిని సీఎంను చేశారు.

ఈ కుంభకోణానికి సంబంధించి లాలూపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. ఇందులో ఒకటైన చైబాసా కోశాగార కేసులో ఇప్పటికే లాలూ దోషిగా తేలారు. ఈ కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ 2013లో న్యాయస్థానం తీర్పు చెప్పింది. ఐదేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. అంతేగాక.. లాలూ ఎన్నికల్లో పోటీ చేయకూడదంటూ ఆరేళ్ల పాటు నిషేధం విధించింది. ఆ సమయంలో రెండున్నర నెలల పాటు జైల్లో ఉన్న లాలూ.. ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చారు.

తాజాగా వచ్చిన తీర్పు దేవగఢ్ కోశాగార కేసుకు సంబంధించినది. 1991 నుంచి 1994 మధ్య ఈ ఖజానా నుంచి రూ.89లక్షలు పశుదాణా పేరుతో స్వాహా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ కేసులో 38 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. కాగా.. విచారణ సమయంలో వీరిలో 11 మంది మృతి తరువాయి 2లో

## ఆయుష్ మందులకు ఆదరణ కరవు

- అవగాహనా రాహిత్యమే కారణం
- ఆలోచన, జీవన విధానంలో మార్పు రావాలి
- హోమియో వైద్యం వల్ల సైడ్ ఎఫెక్ట్ ఉండవు
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ఘనంగా జెఎస్‌పీఎస్ హోమియోపతి మెడికల్ కాలేజీ స్వర్ణోత్సవ సంబరాలు



హైదరాబాద్: నగరంలోని రామంతాపూర్ జెఎస్‌పీఎస్ హోమియోపతి మెడికల్ కాలేజీలో స్వర్ణోత్సవ సంబరాలను భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. శరీరం, మనసు అదుపు తప్పే పరిస్థితులు వచ్చాయన్నారు. ఆయుష్ మందుల ప్రాధాన్యతను గుర్తించారు కానీ తగిన గౌరవం ఇవ్వలేదన్నారు. అయితే ఇందుకు రాజకీయ కారణాలు ఏమి లేవని ఆయన స్పష్టం చేశారు. అవగాహన రాహిత్యం వల్లే ఇలా జరిగిందన్నారు.

**వెంకయ్య ప్రసంగంలోని ముఖ్యాంశాలు..**

మన ఆలోచన జీవన విధానాల్లో మార్పులు రావాలి. మనసు, ఆలోచనల్లోనూ మార్పులు వచ్చాయి. శారీరక శ్రమ తగ్గింది ఆధునికత, యాంత్రీకరణ వచ్చింది. మానసిక సంతులనం అవసరం. సమాజంలో విలువలు పోయాయి. మొరాలిటీ పోయి సైన్స్ మాత్రమే మిగిలింది. పాపం సచిన్ టెండూల్కర్ తరువాయి 2లో

## బీజేపీది డర్టీ గేమ్

- కోర్టు తీర్పు ఏకపక్షంగా ఉంది
- న్యాయకోసం పోరాటం చేస్తా
- కోర్టు తీర్పు రాజకీయ ఎత్తుగడ
- తీర్పుపై లాలూ స్పందన



రాంచీ : దాణా కుంభకోణం కేసులో సీబీఐ వెలువరించిన సంచలన తీర్పుపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. తనను దోషిగా తేల్చడంపై లాలూ బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ డర్టీ గేమ్ ఆడుతుందంటూ విమర్శల వర్షం కురిపించారు. కోర్టు తీర్పు ఏకపక్షంగా ఉందని.. న్యాయకోసం తమ పోరాటం కొన సాగిస్తామంటూ పేర్కొన్నారు.

చివరికి న్యాయమే గెలుస్తుందంటూ చెప్పుకొచ్చారు. నిజం చెప్పులేసుకునే లోపే.. అబద్ధం సగం ప్రపంచాన్ని చుట్టి వస్తుందంటూ తరువాయి 2లో

## భారతీయ జనతా పార్టీ కీలక నియామకాలు

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ శనివారం కీలక నియామకాలు జరిపింది.

నాగాలాండ్ ఎన్నికల ఇన్‌చార్జిగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, త్రిపుర ఎన్నికల ఇన్‌చార్జిగా అసోం మంత్రి హిమంత బిస్వా శర్మను పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా నియమించారు. నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి.

ప్రస్తుతం నాగాలాండ్ అసెంబ్లీలో నాగాపీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)కు మెజారిటీ ఉంది. త్రిపుర అసెంబ్లీలో సీపీఎం మెజారిటీ కొనసాగిస్తోంది.

1998 నుంచి త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సర్కార్ కొనసాగుతున్నారు.

## పాక్ రేంజర్ల కాల్పులు

### ముగ్గురు భారత జవాన్ల మృతి



న్యూఢిల్లీ: పాకిస్థాన్ సైన్యం మరోసారి కాల్పుల విరమణ ఒప్పదాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కశ్మీర్లోని కేరీ సెక్టార్లో తరువాయి 2లో

## ఏపీని కాలుష్య రహితంగా మార్చాలి

- ఎయిర్ క్వాలిటీ చెక్ సెంటర్ల ఏర్పాటు
- అన్ని రాష్ట్రాలకు మనమే రోల్ మోడల్‌గా మారాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి: ఏపీని కాలుష్య రహిత రాష్ట్రంగా మార్చాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఎయిర్ క్వాలిటీ చెక్ సెంటర్లు ఏర్పాటు చేసి... కాలుష్య కారకాలను తెలుసుకొని నియంత్రించాలని ఆదేశించారు.

ఇ-ఆఫీసులో అన్ని రాష్ట్రాలకు మనమే రోల్ మోడల్. మార్చి నాటికి ఏపీ పేపర్‌లెస్ ఆఫీసుగా మారాలి. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంపై వర్చువల్ ప్రెజెంటేషన్ డ్రోన్ల నిర్వహణకు... ప్రత్యేకంగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి సీఈవోను నియమిస్తాం.

సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో పురోగతి, రహదారుల స్థితిగతులు... వివిధ ప్రాంతాల్లో చేపట్టిన గ్రీనరీ అభివృద్ధిని... వారానికి ఒకసారి డ్రోన్లతో పర్యవేక్షించాలి అని చంద్రబాబు ఆదేశించారు.

## నదిలో పడిన బస్సు..

- 32 మంది దుర్మరణం
- పలువురికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



జైపూర్: రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రయివేటు బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి నదిలో పడింది. ఈ ప్రమాదంలో 32 మంది దుర్మరణం చెందారు. పలువురు గాయపడ్డారు. సవాయ్ మధోపూర్‌లోని దుబి వద్ద శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

సవాయ్ మధోపూర్ నుంచి లాల్‌సోత్ వెళ్తున్న ఓ ప్రయివేటు బస్సు దుబి వద్ద బనస్ నదిపై ఉన్న వంతెనను దాటుతుండగా అదుపుతప్పి నదిలో పడిపోయింది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనా తరువాయి 2లో



# కేడిపేటలో కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు పర్యటన




నర్సీపట్నం : గొలుగొండ మండలం కేడిపేటలో శనివారం ఉదయం కేంద్ర పౌరవిమానయానశాఖా మంత్రి అశోక్‌గజపతిరాజు విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన కేడిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటైనర్ కంప్యూటర్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం క్లాస్ రూమ్‌లను పరిశీలించారు. తర్వాత అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘన



నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కంప్యూటర్ విద్యలో రాణించి ఉపాధి కల్పన ద్వారా మీ కుటుంబాల పోషనాల్లో భాగస్వాములు కావాలన్నారు. అలాగే సాంస్కృతి సాంప్రదాయాలను విలువలను కాపాడుతూ ఉంటే దేశ భవిష్యత్ ముందుకు వెళ్లాతాడన్నారు. దేశ నాయకులకు విగ్రహాలకు ఏర్పాటు భారత సంస్కృతి కాదన్నారు. 120 సంవత్సరాలు చరిత్ర కలిగిన అల్లూరి వంటి



వారినిఈ రోజుల్లో ఇప్పుడే మరణించిన వారిలో ఇన్ని కార్యక్రమాలు జరుపుకుంటున్నమంటే ఆమహనీయుల త్యాగఫలమేనన్నారు. హోంశాఖ ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ స్వాతంత్ర చరిత్ర కలిగిన అల్లూరి బ్రిటిష్ దొరలను పారద్రోలారని ఆయన ఆశయ సాధనకే ఇక్కడ చారిత్రక ప్రాంతాలను కాపాడుకోవాలన్నారు. రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్వాతంత్ర చరిత్ర కలిగిన కేడిపేట గ్రామాన్ని బస్సులపై, కార్యాలయాలపై కేడిపేట అని రాయడం, 80శాతం ప్రజలు అదే మాట సంభోదిస్తుండటం మంత్రి అయ్యన్న తప్పుపట్టారు. ఇకపై ఎవరు పిలవడం, రాయడం చేయకుండా కృష్ణదేవిపేట అనే పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అవంతి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, సిఇఒ గెడ్డం శేఖర్‌బాబు, జెడ్పీ చైర్ పర్శన్ లాలం భవానీ భాస్కర్, జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, క్షత్రియ సంఘ ప్రతినిధులు రమేష్, దాట్ల రాఘవరాజ, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, సర్పంచ్ లగుడు పద్మ, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు, సౌత్ ఇండియా, ఆల్ ఇండియా సంఘాల నేతలు సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఫెడరేషన్ కప్ పోటీలకు నర్సీపట్నం బాడిబిల్డర్లు



నర్సీపట్నం : ఈ నెల 24న విశాఖపట్నం కూర్మన్నపాలెంలో జరగనున్న ఆంధ్ర ఫెడరేషన్ కప్ పోటీలకు నర్సీపట్నం జివిఆర్(జిమ్) కోచ్ పురుషోత్తం వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 10 మంది బాడీ బిల్డర్స్ ఈ పోటీలకు వెళ్లనున్నారు. సిహెచ్.కృష్ణ కిశోర్ గతంలో పలు జిల్లా పోటీల్లో చాంపియన్‌గాను, పలు రాష్ట్ర పోటీల్లో ప్రథమ స్థానాలను సాధించారు. అదే విధంగా సౌత్ ఇండియా పోటీల్లో మూడవ స్థానం పొందటం జరిగింది. ఈ పది మంది సిహెచ్.కృష్ణకిశోర్, జి.సురేష్, డి.శ్రీను, ఎం.శ్యామ్, శివశేషు, భాషా తదితరులు పది మందిని పోటీల్లో పాల్గననున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని వారు కలిశారు.

ఈ సందర్భంగా విజయం సాధించి సాధించి నర్సీపట్నం, విశాఖపట్నం పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారికి తెలియజేశారు. క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## పిల్లలచే క్రిస్మస్ వేడుకలు



రావులపాలెం : స్థానిక సిద్దార్ధ స్కూలు నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూలు ఆవరణలో జరిగిన ఈ క్రిస్మస్ వేడుకల్లో పాఠశాల ఆవరణలో విద్యార్థులచే ఏర్పాటు చేసిన పశువులపాక, క్రిస్మస్‌ట్రీలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ ముల్లారావు మాట్లాడుతూ జీసెస్ గొప్పతనాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు తెలిపారు. జీసెస్ బోధనలు లోకానికి శాంతిని చేకూర్చుతాయని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులు శాంతాక్లాజ్ వంటి పలు వేషధారణలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూలు ఆవరణలో శనివారం విద్యార్థినీ విద్యార్థులచే క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా పి.వి.ఎస్ సూర్యకుమార్ క్రిస్మస్ కేకును కట్‌చేసి క్రీస్తు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన...

చోడవరం: మండలంలోని నర్సయ్యపేట గ్రామంలో డేరింగ్ బాయ్స్ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ బ్లడు బ్యాంకు పర్యవేక్షణలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు.

రక్తహీనతలతో బాధపడే వారు నేటికీ మనకు కనపిస్తూనే ఉన్నారని తెలిపారు. రక్తదానంపై అపోహలొద్దని తెలియజేసారు. రక్తం ఎన్నిసార్లు దానం ఇస్తే అంత మంచిదని తెలియజేసారు.

రక్తదాన శిబిరాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న యువతను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో 50 మంది యువకులు తమ రక్తాన్ని స్వచ్ఛందంగా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కనిశెట్టి సన్యాశిరావు(మత్స్యరాజు), ఎం.పి.పి గూనూరు కొండతల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులూ తస్మాత్ జాగ్రత్త!

### జాతీయ వినియోగదారుల దినోత్సవ సదస్సులో మానికి రెడ్డి

కాకినాడ : వస్తువుల కొనుగోలులో వినియోగదారులు జాగ్రత్త వహించాలని వినియోగదారుల రక్షణ సమితి జనరల్ సెక్రటరీ మానికి రెడ్డి సత్యన్నారాయణ పేర్కొన్నారు.జాతీయ వినియోగదారుల దినోత్సం సందర్భంగా శనివారం స్థానిక స్వామి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసారు.ఈ సందర్భంగా మానికి రెడ్డి మాట్లాడుతూ ఖరీదైన ఆభరణాల కొనుగోలు దగ్గర నుండి చిల్లర వస్తుల వరకు వర్తకులు తూకంలో మోసం చేస్తూ వినియోగదారులను బురిడీ కొట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు.వీరి మోసాలనుండి నుండి వినియోగ దారులు తగు జాగ్రత్తలు తీసుకొంటే మోసపోవడం జరగదన్నారు.1954లోనే ఆహరపదార్ధాల కల్తీ నిరోధక చట్టాన్ని రూపొందించింది అయితే నేటికీ వినియోగదారుడు అవగాహనలేక నిత్యం మోసపోవడం పరిపాటిగా మారిందన్నారు. వర్తకుల మోసాల నుండి వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఉదాహరణకు బంగారం కొనుగోలు చేసేటప్పుడు రాళ్ళ ఆభరణాలలో బంగారాన్ని రాళ్ళను వేరుగా తూకం వేస్తున్నారోలేదో గమనించాలాన్నారు.ఖరీదు చేసిన బంగారం రశీదులో బంగారం స్వచ్ఛత ను తెలిపే 18,22,24 క్యారెట్లు అంశాన్ని పొందుపరిచారోలేదో చూడాలన్నారు.బిల్లులో నికర బరువు,ధర స్వచ్ఛత వివరాలు సరి చూసుకోవాలి.బంగారు ఆభరణాలు తూకం ఎలక్ట్రానిక్ మిషన్‌ద్వారా తూస్తున్నారోలేదో గమనించాలి. ఎలక్రానిక్ మిషన్‌లపై లీగల్ మెట్రాలజీ శాఖ సీల్ ఉందా లేదా గమనించాలి.బంగారం కొనుగోలు చేసేటప్పుడు వర్తకుల ప్రవర్తనలో ఏదైనా అనుమానం వస్తే వెంటనే తూనికలు కొలతల శాఖ కార్యాలయానికి సమాచారం అందించండం, లేదా హెల్ప్‌లైన్ 1967 నెంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు.

అలాగే పప్పులు కొనుగోలు చేసేటప్పుడు మిఠాయి రంగు కలపడం వలన క్యాన్సర్ సంబందిత వ్యాధులు వస్తాయన్నారు.వీటిని గమనించాలంటే ఒక పరీక్ష నాళికలో కొంచెం పప్పును తీసుకొని దానిలో కొంచెం నీరు, కొంచెం సజల హైడ్రో క్లోరిక్ ఆమ్లం కలపాలి ఎరుపు రంగు కనిపించినట్లయితే ఆ పప్పు కల్తీ జరిగిందని తెలుస్తుంది.నిత్యం వాడే కారం దనియాల పొడి,పసుపు,తదితర వాటిలో మెత్తటి తవుడు,రంపంపొట్టు ,ఇటుకలపొడి ధూళి కలుపుతూ ఎక్కువుగా మోసం చేస్తున్నారు.

దీనివలన జీర్ణ సంబందిత వ్యాధుల వస్తున్నాయి. ఈ కల్తీని కనుగొనాలంటే కొద్దిగా దనియాల పొడిలో నీళ్ళు కలిపి సిల్వర్ నైట్రేడ్ వేస్తే తెల్లటి రంగు వచ్చినట్లయితే కల్తీజరిగినట్లు గమనించాలి.ఈ విధంగా కల్తీలను కనుగొని ధనం...ఆరోగ్యం కాపాడుకోవడంలో జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎం.ఎ.స్వామి,కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ , విద్యార్థినీ విద్దార్థులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## బీజేపీది డర్టీ గేమ్

ఆరోపించారు. కోర్టు తీర్పు ఓ రాజకీయ ఎత్తుగడ మాత్రమే అంటూ లాలూ ప్రసాద్ పార్టీ ఆర్జేడీ కూడా మండిపడుతోంది. సాక్ష్యాలను తారుమారు చేశారని, ఈ కేసులో న్యాయం కోసం హైకోర్టుకు వెళ్తామంటూ పేర్కొంది.

## బుద్ధి గడ్డి తిన్నాది

చెందగా, మరో ముగ్గురు అప్రూవర్‌గా మారారు. ఇంకో ఇద్దరు నేరాన్ని అంగీకరించడంతో 2006లో వారికి శిక్ష విధించారు. తాజాగా మిగిలిన 22 మందిపై విచారణ చేపట్టిన సీబీఐ ప్రత్యేక కోర్టు లాలూ సహా 15 మందిని దోషులుగా తేల్చింది. దీంతో సీబీఐ అధికారులు లాలూను కస్టడీలోకి తీసుకున్నారు. ప్రస్తుతం లాలూను రాంచీ జైలుకు తరలిస్తున్నట్టు సమాచారం.

భారీ పోలీసు బందోబస్తు

ఈ కేసు విచారణ సందర్భంగా లాలూతో పాటు ఆయన కుమారుడు తేజస్వియాదవ్ కూడా న్యాయస్థానం వద్దకు చేరుకున్నారు. ఈ కేసు తీర్పులో ఉత్కంఠత నెలకొనడంతో ఆయన మద్దతుదారులు, భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీంతో పోలీసులు న్యాయస్థానం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆయుష్ మందులకు ఆదరణ కరవు

నిన్న పార్లమెంట్‌లో మాట్లాడారు. మంచి ఆరోగ్యం ఉంటే ఆదాయాలు పెంచుకోవచ్చు. ఆదాయం ఉన్నంత మాత్రాన ఆరోగ్యాన్ని సంపాదించలేం. ప్రేమ, సేవ మన సంస్కృతిలో భాగం కావాలిఅని ఆయన చెప్పుకొచ్చారు.

కొన్ని వ్యాధులు ప్రజలను బాగా ఇబ్బంది పెడుతున్నాయన్నారు. అలాంటి వ్యాధుల మీద పరిశోధనలు సాగాలి.. తక్కువ ఖర్చుతో ఎక్కువ నయం అయ్యే వైద్య విధానాన్ని అవలంబించాలని సూచించారు. గాంధీజీ కూడా హోమియో వైద్యాన్ని ప్రోత్సహించారని చెప్పారు. ఆయన్ని గుర్తు పెట్టుకుని, ఆయన చెప్పినవి మరచి పోతున్నామని వెంకయ్య ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. హోమియో వైద్యం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ వచ్చాక ఆయుష్ వైద్యం మీద ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నారు. హానిమాన్ చూపిన పద్ధతుల్లో వైద్య సేవలని ప్రజలకు విరివిగా అందుబాటులోకి తేవాలని ఆయన పిలుపునిచ్చారు.

సారూప్యత సూక్ష్మ మోతాదులో మందుతో వైద్యం చేయడం ఎంతో అవశ్యకమన్నారు. కేవలం చికిత్స, వ్యాధికి పరిమితం కాకుండా, రోగి, రోగం, ఔషధం కేంద్రంగా వైద్యం జరిగేలా చూడాలని ఆయన వైద్యులకు సూచించారు. పావులూరి కృష్ణ చౌదరి ఉమ్మడి ఏపీలో హోమియోకి మంచి ఆదరణ కలిగించారని గుర్తు చేశారు. ప్రభుత్వం యోగాని కూడా ప్రోత్సహిస్తున్నది.. ధ్యానం కూడా మంచి వైద్య విధానమని వెంకయ్య సూచించారు. మన ఆరోగ్యం దేశ మహాభాగ్యం అని ఆయన పేర్కొన్నారు. హెల్తీగా ఉండే ప్రజలతోనే దేశం శక్తి వంతం అవుతుందని ఉపరాష్ట్రపతి చెప్పుకొచ్చారు.

## నదిలో పడిన బస్సు..

స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. స్థానికుల సాయంతో బస్సును ఒడ్డుకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 32 మంది మృతదేహాలను వెలికి తీసినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు గాయపడగా.. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి వంతెన గోడను ఢీకొట్టడంతో బస్సు నదిలో పడిపోయినట్లు స్థానికులు తెలిపారు.

ప్రయాణికుల్లో కొందరు మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, అసోం రాష్ట్రాలకు చెందినవారు కూడా ఉన్నారు. వీరంతా లాల్‌సోత్‌లోని రామ్‌దేవ్రా ఆలయాన్ని దర్శించుకోడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఘటనపై రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని.. బాధితులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మరోవైపు రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజే కూడా ఘటనపై స్పందించారు. సహాయకచర్యలు కొనసాగుతున్నట్లు ట్వీట్ చేశారు.

## పాక్ రేంజర్ల కాల్పులు

కాల్పులకు తెగబడిన పాక్ రేంజర్లు ముగ్గురు భారత జవాన్లను పొట్టన బెట్టుకున్నారు. 120వ ఇన్‌ఫ్యాంట్రీ బ్రిగేడ్ బెటాలియన్‌కు చెందిన జవాన్లు నియంత్రణ రేఖ వెంబడి గస్తీలో కాస్తుండగా.. పాక్ సైన్యం కాల్పులు జరిపింది. రాజౌరీ జిల్లాలో శనివారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. పాక్ జరిపిన ఆకస్మిక కాల్పుల్లో ఆర్మీ మేజర్ సహా ముగ్గురు భారత జవాన్లు వీర మరణం పొందారు. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం తిరిగి కాల్పులు ప్రారంభించింది.

పాక్ బలగాలు శుక్రవారం సాయంత్రం కూడా రాజౌరీ జిల్లాలోని లామ్ సెక్టార్లో నియంత్రణ రేఖ వెంబడి కాల్పులకు తెగబడ్డాయి. భారత పోస్టులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాయి. నౌషెరా సెక్టార్లో గురువారం సాయంత్రం కూడా పాక్ కాల్పులు జరిపింది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం కూడా ఎదురు కాల్పులకు దిగింది. దీంతో ఇరు వర్గాల మధ్య గంటకుపైగా కాల్పులు జరిగాయి.

## అనుమతులు లేనిదే ఫ్లెక్సీలు కట్టరాదు

### సిఐ బొక్కా పెద్దిరాజు



రావులపాలెం : ఫ్లెక్సీలు కట్టడంలో తరచు వివాదాలు జరుగుతుండడంతో స్థానిక పంచాయితీ కార్యాలయంలో సిఐ బొక్కా పెద్దిరాజు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ భారీ ఫెక్సీలు పెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలు అరికట్టేందుకు ఫెక్సీలు ఎక్కడపడితే అక్కడ కట్టరాదని అన్నారు. మండలంలో ఫ్లెక్సీలు కట్టదలిస్తే తమ వద్దనుండి, పంచాయితీ వద్దనుండి పర్మిషన్ తీసుకొని మాత్రమే కట్టాలని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు కడితే స్థానికులు తమ దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్, ఎమ్‌పిడిఓ వై ఉమామహేశ్వరరావు, అన్ని పార్టీల ప్రతినిధులు గుత్తుల పట్టాభిరామారావు, జవ్వాది రవిబాబు, పెచ్చెట్టి చిన్నారావు, సాధనాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 40వ వార్డు పరిధి పార్వతినగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూలులో క్రిస్మస్ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన వేడుకలలో చిన్నారులు వివిధ వేషధారణలో అలరించారు. క్రిస్మస్ శాంతాక్లాస్, దేవదూత వేషధారణ పలువురిని ఆకర్షించింది. కరస్పాండెంట్ షేక్ ఫరీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో స్కూల్ ప్రిన్స్‌పాల్ సహరత్ బీబీ, ఉపాధ్యాయులు రుబీనా, రజియా పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుంచి
# కొణతాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అనకాపల్లి : పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు పలక ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ పలక రవి ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయని, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా ఈ పోటీలను పలక రవి నిర్వహిస్తున్నట్లు ఉగ్గిన శ్రీను, ఎన్టీఆర్ గ్రౌండ్ క్రికెట్ ప్లేయర్స్ ఆర్గనైజింగ్ తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద 30, వేలు, ద్వితీయ బహుమతి కింద 20 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు 9959378099, 7396899234 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆర్గనైజర్లు కోరారు.

# ఉపాధి అవకాశాలు అపారం
## ఎంపీ. హరిబాబు




విశాఖపట్నం : దేశంలో మానవ వనరులు, ఉపాధి అవకాశాలు అపారంగా వున్నా, యువత వాటిని అందిపుచ్చుకోవడంలో వివిధ కారణాలతో విఫలమవుతున్నారని విశాఖ ఎం.పీ. హరిబాబు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, ఆరిలోవ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రధాన మంత్రి కౌశల వికాశ యోజన పథకంలో భాగంగా అభ్యర్థుల నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వృత్తిలో రాణించడానికి విద్యతో పాటు, నైపుణ్యంకూడా అవసరమని, లోకం పోకడ తెలిసి, చక్కని భావ వ్యక్తీకరణ కలిగి కష్టపడే వారికి విజయం తప్పక వరిస్తుం దని అన్నారు. సరైన పరికరాలు కూడా లేని కొన్ని సంస్థలలో చదివిన వారు, నైపుణ్య లేమితో నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని, అటువంటి వారిని కూడా తగిన శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాలు చూపేందుకు, హిందుస్తాన్ పెట్రోలియం లాంటి సంస్థలు ముందుకు రావడం ముదావహమని, ఈ సౌకర్యాలను అర్హులందరూ వినియోగించు కోవాలని కోరారు.

డిసెంబరు 16 నుండి ఇన్స్టిట్యూట్ పాటిస్తున్న స్వచ్చ భారత్ పక్షోత్సవాలలో భాగంగా, మహిళా అభ్యర్థులందరికి హెల్త్ కిట్లు అందజేశారు. బి.జె.వై.ఎం. జాతీయ కార్యదర్శి ఆడారి కిషోర్ కుమార్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సి.వి.ఎన్.దాసు, మహేష్, శశిభూషణ్, హైమ, జయప్రకాష్, సల్మ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ కరపత్రం ఆవిష్కరణ




కరపత్రాలను అవిష్కారిస్తున్న సనపల బంగారురాజు

మాధవధార : పూర్వ విద్యార్థుల మహిళా విభాగం అద్వర్యంలో జివిఎంసీ మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కమిటి ఛైర్మన్ సనపల బంగారురాజు పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాల కరపత్రాన్ని కార్యాలయం అవరణలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే యేడాది జనవరి 29,30 ఫిబ్రవరి 1వ తేదిలలో పాఠశాల స్వరోత్సవాలలో భాగస్వామ్యం కావాలని అన్నారు. నేటి నుండి ఇంటింటికి వెళ్ళి కరపత్రల పంపిణి చేయ్యనున్నట్లు ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థులందరు హజరు కావాలని అహ్వానించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జనవరి 5వ తేది నుండి జివిఎంసి పాఠశాలల విద్యార్థులకు పలు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని పాఠశాలలకు అహ్వానాలు పంపించడం జరుగుతుందని అన్నారు. పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల మహళా కమిటిని ఎర్పాటు చేయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు పైడి పుణ్యవతి, సనపల సుమతి, భగవతి సుజాత, సనపల రామలక్ష్మి, కంచరాన నాగమణి అధిక సంఖ్యలో మహిళాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సరిహద్దు గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభం

కొయ్యూరు : గూడెంకొత్తవీధి కొయ్యూరు సరిహద్దు గ్రామాల్లో రోడ్డు పనులను చేపట్టారు. గూడెంకొత్తవీధి మండలం గరికబంద నుంచి కొయ్యూరు మండలంలో నేరేళ్లబంద వరకు రోడ్డు నిర్మిస్తున్నారు. బూదరాళ్లను అనుకొని ఉన్న గ్రామాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

# చంద్రన్న క్రిస్టమస్ కానుకులు పంపిణీ



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల క్రిస్టమ్స్ కానుకుగా ఉచిత సరుకులు అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ చిక్కా.విజయ్ బాబు అన్నారు, కార్యక్రమంలో బాగంగా 19 వ వార్డు గల డిపోలో చంద్రన్న క్రిస్టమస్ కానుకులు లబ్ధి దారులకు పంపిణి చేశారు. ఇందులో తాసిల్దార్ గంగాధరరావు, భీమిలి, తగరపువలస టౌన్ టి.డి.పి.అధ్యక్షులు గంటా.నూకరాజు, కొప్పల రమేష్, పి.యోగి, ఎం.సంజీవ్ కుమార్, జి.పోలిరాజు, సిద్ధర్థా వర్మ. దాసరి.వెంకటేష్, కె.అప్పన్న ఎస్.సూర్యనారయణ కె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న భీమా పరిహారం అందచేత



భీమిలీ : భీమునిపట్నం ప్రమాదంలో మృతి చెందిన గుడేపు వలస అప్పారావు భార్య గుడేపువలస నూక రత్నం కు చంద్రన్న భీమా ఐదు వేల రూపాయలు తగరపువలస పట్టణ టి.డి.పి. అధ్యక్షులు కొప్పల.రమేష్ అందించారు. ఈ కార్యక్రమం లో బి.నీలకంఠము, ఎం..త్రినాద్, జె.రాజారావు, శ్రీదేవి చంద్రన్న భీమా మిత్ర సభ్యురాలు పోతిన .వెంకటలక్ష్మి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింగ్ బోర్డు స్కూల్‌లో
# క్రిస్‌మస్ వేడుకలు

మాధవధార : మాధవధారలో ఉన్న స్ప్రింగ్ బోర్డు స్కూల్‌లో క్రిస్‌మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థు వివిధ వేషాదారణలతో అలరించారు. ఈ సందర్భంగా నిర్వహకులు డికెవి.కుమార్ మాట్లాడుతూ చిన్న నాటి నుండి విద్యార్దులకు పండుగుల విశిష్టతల గురించి తెలియజేయ్యల్సిన అవసరం ఎంతయిన ఉందని అన్నారు. ప్రతి యేడాది ఇటువంటి పండుగులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వినిలా, వయసు ప్రిన్సిపాల్ ప్రశాంతి, టిచర్స్ పింకి, అరుణ, స్వాతి, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ల జారీపై
# జర్నలిస్టుల్లో ఆందోళన అనవసరం

విశాఖపట్నం : కొత్త అక్రిడిటేషన్ల జారీపై జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్‌లు స్పష్టం చేశారు. వచ్చే ఏడాదికి అక్రిడిటేషన్ల జారీపై విధి విధానాలను రూపొందించేందుకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ఈనెల 22న అన్ని జర్నలిస్టు యూనియన్లతో అమరావతిలో సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు.

ఈనెల 29న మరో సమావేశం నిర్వహిస్తున్నారని, అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ఏ ఒక్క జర్నలిస్టుకు అన్యాయం జరిగినా ఏపీడబ్ల్యూ జేఎఫ్ ఆందోళనకు సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం పాత అక్రిడిటేషన్లను మూడు నెలల పాటు రెన్యువల్ చేయాలని సమాచార పౌరసంబంధాల శాఖ నిర్ణయించిన విషయం తెలిసిందేనన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తోందని వివరించారు. ఈ విషయాన్ని జర్నలిస్టుల మిత్రులు గమనించవలసిందిగా సూచించారు.



**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజక వర్గం సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం చినగదిలి లో ఘనంగా జరిగాయి. సుమారు 200 మంది చర్చి పాస్టర్ లను ఈసందర్భంగా సన్మానించడం జరిగింది.వారికి నూతన వస్త్రములు బహూకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా తైనాల విజయ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్, గొల్లబాబూరావులు హాజరైనారు. క్రిస్మస్ వేడుకల అనంతరం సుమారు 3000 వేలమందికి విందుభోజనం ఏర్పాటు చేశారు. ఆహ్వానకమిటీ సభ్యులు నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, విజయ చందర్, రవి రెడ్డి, కొయ్య ప్రసాద్ రెడ్డి, హనోక్, రామన్న పాత్రుడు, ముగడ సురేష్, బోని శివరామ క్రిష్ణ, తదితరులంతా పాల్గొన్నారు.**

# గౌరీ పరమేశ్వరులని దర్శించుకున్న అమర్



అనకాపల్లి : పట్టణంలో విజయ రామ రాజుపేటలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా ఉదయం నుంచి గౌరీ పరమేశ్వరులకి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా, వైసిపి నాయకులు గుడివాడ అమర్‌నాధ్, అమ్మ వారిని దర్శించుకున్నారు. వైసిపి నాయకులు గుడివాడ అమర్‌నాధ్ దంతులూరి దిలీప్ కుమార్,జాజుల రమేష్, గొర్లి సూరిబాబు, గైపూరి రాజు, తదితరులు గౌరీపరమేశ్వరులని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చంద్రన్న కానుకల పంపిణీ

నాతవరం: చంద్రన్న కానుకలను ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. ఆరు రకాల చంద్రన్న కానుకలను రేషన్ కార్డుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు పేదలు పండు గను సంతోషంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ సరుకులను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కనకారావు, అంకంరెడ్డి జమీలు, ఆర్ఐసత్యనారాయణ,త్రిమూర్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసుదర్శన నృసింహ హోమం

సింహాచలం : రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వ ఆస్థాన జ్యోతిష్యులు పి విశ్వనాధ్ అధ్వర్యంలో సింహాద్రిపై శ్రీ సుదర్శననృసింహ హోమం ఘనముగా జరిగింది. సింహాచలేశుని ప్రతినిధిగా యజ్ఞమూర్తి చక్రపెరుమాళ్ స్వామివారిని కల్యాణమడపంలో అధిష్టింపజేసి అర్చక పరివారం పాంచరాత్ర ఆగమశాస్త్రానుసారం హోమం నిర్వహించారు. నృసింహస్వామి వారి సహస్రనామాలను పారాయణ చేసారు. యజ్ఞ మంత్రాలను వల్లిస్తూ అర్చకులు హోమంలో ద్రవ్యాలను వేసారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసారు. దేవాలయ ఆస్థానాచార్యులు డాక్టర్ టిపి.రాజగోపాల్ పర్యవేక్షణలో ఆర్జిత సేవగా జరిగిన నృసింహ హోమం రాష్ట్రప్రభుత్వ ఆస్థాన జ్యోతిష్యులు పి విశ్వనాధ్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం హోమం ప్రసాదం భక్తులందరికీ పంచిపెట్టారు. అనంతరం రాష్ట్రప్రభుత్వ ఆస్థాన జ్యోతిష్యులు పి విశ్వనాధ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలవరం పాజెక్టు నిర్మాణం పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు ఆ స్వామివారి ఆదేశానుసారం సింహాద్రినాధుని సన్నిధిలో శ్రీ సుదర్శననృసింహ హోమం జరించటం జరిగిందన్నారు.



# డిసిఐ ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించాలి

**- ఎసెట్ వాల్యూర్ బిడ్డింగ్ రద్దు చేయాలి**
**- పార్లమెంట్ ఎదుట టిడిపి ఎంపిలు నిరసన వ్యక్తం చేయాలి**
**- అఖిలపక్ష రాజకీయపార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**
**- డిసెంబర్ 27న భారీ నిరసన**



విశాఖపట్నం : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)ని 100% ప్రైవేటీకరించాలన్న బిజెపి ప్రభుత్వం నిర్ణయాన్ని అఖిలపక్ష రాజకీయపార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తక్షణం డిసిఐ ప్రయివేటీకరణ చర్యలు ఉపసంహరించాలని ఈరోజు సిఐటియు కార్యాలయంలో డిసిఐ నాన్‌ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్షరాజకీయ పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం కోరింది. డిసెంబర్ 27న డిసిఐ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నగరంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని, అలాగే దశలవారీగా అఖిలపక్ష రాజకీయపార్టీలు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించింది.

గత కొన్ని నెలలుగా డిసిఐ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నగరంలో పెద్ద ఎత్తున కార్మికసంఘాలు నిరసనలు చేస్తున్నాయి. గత మూడురోజులు డిసిఐ ఉద్యోగులు సమ్మె చేసారు. అయిన బిజెపి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా ఎసెట్ వాల్యూర్ బిడ్డింగ్ విడుదల చేయడం అత్యంత దుర్మార్గం. ఈ చర్యని అఖిలపక్ష రాజకీయపార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

1976లో కేవలం 28కోట్ల పెట్టుబడితో విశాఖ కేంద్రంగా ఏర్పడిన డిసిఐ నేడు 6వేల కోట్ల ఆస్తులు ఆర్జించింది. ప్రస్తుతం 1855.35కోట్ల రూపాయలు విలువైన వర్కు ఆర్డర్లు డిసిఐ చేతిలో ఉన్నాయి. దేశంలో పోర్టుల విస్తరణలో కీలక భూమికపోషిస్తున్నది. నేడు ప్రపంచంలో టాప్‌టెన్ డ్రెడ్జింగ్ సంస్థల్లో డిసిఐ 5వ స్థానంలో వుంది. విశాఖకు చెందిన ఇంతటి విశిష్టమైన సంస్థను మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరించాలని నిర్ణయించడం దేశద్రోహమే.

దేశ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి. తెలుగుదేశం ఎంపిలను పార్లమెంట్ ఎదుట నిరసన వ్యక్తం చేసేలా నిర్ణయం చేయాలి. కేంద్రమంత్రివర్గంలో డిసిఐపై ప్రయివేటీకరణ నిర్ణయం జరిగినప్పుడు క్యాబినెట్‌లోని తెలుగుదేశంకి చెందిన మంత్రులు ఎందుకు వ్యతిరేకించలేదో విశాఖ ప్రజలకు సమాధానం చెప్పాలి. బిజెపి ఎంపి హరిబాబు డిసిఐపై రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఈయన ధోరణి డిసిఐ అమ్మకానికి అనుకూలంగా వుంది. హరిబాబు చర్య విశాఖ ప్రజలకు ద్రోహం చేయడమే. ఇప్పటికైన బిజెపి ఎంపి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే చర్యలు చేపట్టాలి. లేని ఎడల అఖిలపక్ష రాజకీయపార్టీలు బిజెపి ఎంపికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

## నాలుగేళ్లలో
# మూడు కోట్లతో అభివృద్ధి

**- అర్హులందరికీ ఇళ్ల స్థలాలు** **- సర్పంచ్ కోరాడ నూకరత్నం**

అనకాపల్లి : మండలంలోని సత్యనారాయణ పురం పంచాయితీ పరిధి గల నిజమైన లబ్ధిదారులందరికి స్థానిక శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ సహకారంతో ఇళ్లు, ఇళ్ల స్థలాలను ఇవ్వడం జరుగుతుందని, సత్య నారాయణపురం సర్పంచ్ కోరాడ నూకరత్నం అన్నారు. సత్యనారాయణపురం పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తను సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాలుగేళ్లలో ఎమ్మెల్యే పీలా, ఎంపీ ముత్తంశెట్టి సహకారంతో మూడు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

కొంత మంధి తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదన్నారు. పంచా యితీ పరిధిలో ఆక్రమణలపై పక్కా సమాచారం రెవెన్యూ అధికారుల వద్ద ఉండడంతో కేసులు పెట్టారన్నారు. ఆధార్‌కార్డు, భూములు, ఇతర ఆస్తుల వారీగా చేస్తున్న విచారణలో పక్కా సమాచారం త్వరలోనే రానుందన్నారు. అది వచ్చే వరకు ఆగకుండా తనపై, తనభర్తపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగతంగా తనపై తన భర్తపై ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్నవారిలో అత్యధికులు ఎన్ని ఇళ్లు ఆక్రమించుకున్నారో ఎంత ప్రభుత్వ స్థలం వారి ఆదీనంలో ఉందో, గతంలో వారు అమ్మిన ప్రభుత్వ స్థలాల వివరాలన్నీ తమ వద్ద ఉన్నాయన్నారు. స్థానిక టీడీపీ నాయకులు కోరాడ మహేష్‌బాబు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో గోవర్ధన్‌గిరిని అభివృద్ధి చేస్తుండడంతో తట్టుకోలేని కొందరు తనపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు విచారణలో ఆక్రమణలన్నీ బయటపడతాయని మహేష్ అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ నాయకులు దూలం హేమ సుందర్, బిల్లకుర్తి సూర్య నారాయణ, కోరాడ నర్సింగహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కాలమార్పు ఎంత కఠినమో

భిన్న ధ్రువ ప్రపంచం ఏర్పడుతున్నదనేది చాలాకాలం కిందటే స్పష్టమైంది. ఈ క్రమంలోనే అమెరికా ఐక్యరాజ్య సమితిని శాసించలేని పరిస్థితి ఏర్పడ్డది. ఈ పరిస్థితిలో భారత్ వంటి మూడవ ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడానికి, ప్రజాస్వామ్య బద్ధంగా మార్చడానికి కృషి సాగించాలె. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప యుద్ధాలకు దిగకూడదనే వైఖరిని బలోపేతం చేయాలె. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా అమెరికా గుర్తించడాన్ని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ అత్యధిక మెజారిటీతో తీర్మానం చేయడం మారిన అంతర్జాతీయ వ్యవస్థకు సూచిక. తమకు అనుకూలంగా ఓటు వేయాలంటూ, అమెరికా ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను, ప్రత్యేకించి మిత్ర దేశాలను తీవ్రంగా హెచ్చరించినప్పటికీ, చాలాదేశాలు లెక్క చేయలేదు. తీర్మానంలో అమెరికాను పేరు పెట్టి విమర్శించనప్పటికీ, తీర్మానం సారాంశం ట్రంప్ నిర్ణయాన్ని తప్పు పట్టేదిగా ఉన్నది. భారత్ సహా 128 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటే వేస్తే, తొమ్మిది మాత్రమే వ్యతిరేకించాయి. ఈ తొమ్మిది దేశాలలోనూ అమెరికా, ఇజ్రాయెల్ మినహాయిస్తే మిగతావి మైక్రోనీసియా, నవురు, టోగో, టోంగా, పలావు, మార్షల్ దీవులు, గ్వాటెమాల, హోండురస్ వంటి అతి చిన్న దేశాలు. వీటిని అమెరికా నయానా భయానా తనకు అనుకూలంగా మార్చుకున్నది. 35 దేశాలు ఎటూ ఓటేయక పోగా, 21 దేశాలు అసలు ఓటింగ్‌కే హాజరుకాలేదు. తమకు వ్యతిరేకంగా ఓటేస్తే ఐక్యరాజ్య సమితికి నిధులు ఇవ్వడం నిలిపివేస్తామని అమెరికా హెచ్చరించడం నైతిక పతనాన్ని సూచిస్తున్నది. ఈ హెచ్చరికను అమెరికా ప్రముఖులే ఏవగించుకుంటున్నారు. వారం రోజుల కిందట భద్రతా మండలిలో కూడా అమెరికా తీసుకున్న నిర్ణయంపై ఓటింగ్ జరిగింది. భద్రతా మండలిలో వీటో హక్కు గల ఐదు శాశ్వతసభ్య దేశాలు కాకుండా, మరో పది తాత్కాలిక సభ్యదేశాలున్నాయి. మొత్తం పదిహేను దేశాల లో పద్నాలుగు దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా ఓటేశాయి. బ్రిటన్, ఫ్రాన్స్ కూడా అమెరికా తో కలిసిరాలేదు. దీనిని బట్టి అంతర్జాతీయ రంగంలో ట్రంప్ నాయకత్వంలోని అమెరికా ఎంత ఏకాకిగా మారిందో తెలుస్తున్నది. కాల మార్పు ఎంత కఠినంగా ఉంటుందో అమెరికా పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. ట్రంప్ విధానాన్ని అమెరికా నుంచి నిధులు పొందే దేశాలు కూడా ఆమోదించకపోవడం ఆశ్చర్యకరమే. అఫ్ఘానిస్థాన్, ఇరాక్ దేశాల నేతలు అమెరికా ప్రతిష్ఠించిన కీలుబొమ్మలు అయినా మద్దతు ఇవ్వలేదు. ఈజిప్టు, పాకిస్థాన్ కూడా అమెరికా వ్యతిరేక తీర్మానాన్ని సమర్థించాయి. మాల్దీవ్స్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ కూడా అమెరికాకు మద్దతు ఇవ్వలేదు. నాటో కూటమిలోని 28 దేశాలలో 21 దేశా లు అమెరికాకు వ్యతిరేకంగా నిలిచాయి. ఇవన్నీ అమెరికా వ్యతిరేకతనే కాదు, ఆ దేశ బలహీనతను కూడా సూచిస్తున్నాయి. ట్రంప్ ఆసియా పసిఫిక్ ప్రాంత ఒప్పందం నుంచి విరమించుకోవడం, నాటో ఖర్చు భరించలేమని చెప్పడం, యునెస్కోకు నిధులు ఇవ్వ నిరాకరించడం మొదలైనవన్నీ అమెరికా క్షీణతకు అద్దం పడుతున్నాయి. ట్రంప్ భవిష్యత్తులో అనుసరించబోమే వ్యూహాలన్నీ ఈ బలహీనత నుంచి వచ్చినవై ఉంటాయి. అమెరికా బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి ట్రంప్ మరింత జాత్యహంకార విధానాలను ఆశ్రయిస్తున్నారు. కానీ పశ్చిమాసియా, యూరప్, తూర్పు ఆసియా మొదలైన అన్ని ప్రాంతాలలోనూ ట్రంప్ విధానాలు ప్రతికూల ఫలితాలనే ఇస్తున్నాయి. ఇది అంతర్జాతీయ వ్యవస్థలో వచ్చిన మార్పును సూచిస్తున్నది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత ప్రపంచం నిరంతర యుద్ధ భయం నుంచి బయట పడ్డదనే ఊరట ఎంతో కాలం నిలువలేదు. అమెరికా ఏకైక అగ్రరాజ్యంగా అవతరించింది. ఏక ధ్రువ ప్రపంచం ఏర్పడటం వల్ల అంతర్జాతీయ వ్యవస్థలు బలహీనపడ్డాయి. ఐక్యరాజ్యసమితి ఒక దశలో అమెరికా జేబు సంస్థగా మారుతుందనే భయం ఏర్పడ్డది. కానీ ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. అమెరికా బలహీనపడుతున్నది. నాటో దేశాలన్నీ ఏకతాటిపై లేవు. అమెరికాది ఒక దారి అయితే యూరప్ దేశాలది మరో దారి. అఫ్ఘానిస్థాన్ భవిష్యత్‌పై సాగే చర్చల లో అమెరికాను పక్కన పెట్టే ప్రయత్నాలు ఇప్పటికే మొదలయ్యాయి. సమైక్య జర్మనీ ఆర్థిక శక్తిగా అవతరించింది. జర్మనీ- ఫ్రాన్స్ కూటమి యూరోపియన్ యూనియన్‌కు ఇరుసుగా మారింది. చైనా ఆర్థిక శక్తిగా బలపడటమే కాకుండా, ప్రపంచీకరణ చోదక పాత్ర వహిస్తున్నది. భారత్ కూడా ప్రాంతీయంగా బలమైన దేశంగా ఎదిగింది. అమెరికా భారత్ తోడ్పాటు కోసం ఆరాటపడుతున్నది. చైనా కూడా భారత్ ప్రాధాన్యాన్ని విస్మరింపలేదు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా సభ్యుల అరెస్ట్

హైదరాబాద్: గంజాయి అంతరాష్ట్ర రవాణా ముఠాలోని ఇద్దరు సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నం నుంచి ఢిల్లీకి గంజాయిని సరఫరా చేస్తున్నఈ ముఠాలోని ఇద్దరు సభ్యులు రాపురోహిత్, ప్రేమ్‌కుమార్‌ను ఎల్‌బీనగర్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి 30 కిలోల గంజాయి, ఒక కారు, రూ.12,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. కాగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

## ఉత్తరకొరియా న్యూక్లియర్ ఏలియన్..!



లాస్ ఏంజెల్స్ : సమయం ఐదున్నర గంటలు కావొస్తోంది. అమెరికాలో అత్యంత ధనిక నగరం లాస్ ఏంజెల్స్ క్రిస్మస్ షాపింగ్ హడావుడిలో ఉంది. ఇంతలో పసిఫిక్ మహా సముద్రం మీదుగా వచ్చిన ఓ వెలుగు నగరప్రజలను సంభ్రమశ్చార్యాలకు గురి చేసింది. ఆకాశంలో చిన్న దీపంలా మొదలై భారీగా ఆకారంలోకి మారి విశ్వంలోకి దూసుకువెళ్తున్నది ఏంటో తెలీక అందరూ అయోమయంలో పడిపోయారు.

పలువురు ఆ దృశ్యాన్ని తమ మొబైళ్లలో బంధించి ఏలియన్లు భూమి మీదకు వచ్చేశాయా? అంటూ సోషల్‌మీడియలో పోస్టులు చేయడం ప్రారంభించారు. అలా పోస్టులు చేసిన వారిలో స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ కూడా ఉన్నారు. అది ఉత్తరకొరియాకు చెందిన న్యూక్లియర్ ఏలియన్ అంటూ మస్క్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. స్పేస్ ఎక్స్ కంపెనీ తన ప్రముఖ రాకెట్ లాంచర్ ఫాల్కన్-9తో మరోమారు ప్రయోగం చేసింది. దాని వెలుగే ఆకాశంలో చిన్న దీపంలా మొదలై భారీ స్థాయికి చేరి నగరవాసులను ఆశ్చర్యానికి గురి చేసింది.

## గొర్రెలతో పాటు వచ్చేసింది... 6 నెలల తర్వాత వీడ్కోలు

చితారా: జార్ఖండ్‌లోని ప్రతాప్‌పురా పోలీసు స్టేషన్ పరిధిలోని నీమాకాత్లో ఒక మహిళ లేడి పిల్లను అటవీశాఖ అధికారులకు అప్పగించింది. 6 నెలల క్రితం గొర్రెలతోపాటు ఆ లేడిపిల్ల ఆమె ఇంటికి వచ్చేసింది. ఇన్నాళ్లూ వాటితోపాటే తింటూ తిరిగింది. ఆ మహిళ కూడా లేడి పిల్లను ప్రేమగా సాకింది. అయితే ఈ లేడిపిల్లను ఎవరైనా చంపేస్తారేమోననే భయం ఆమెను నిత్యం వెంటాడేది. దీంతో ఆమె ఆ లేడిపిల్లను అటవీశాఖ అధికారులకు అప్పగించింది. వారు ఆ లేడిపిల్లను జూపార్కుకు తరలించారు. కాగా ఆ మహిళ లేడిపిల్లకు ఇంట్లో పాలు పట్టేది. తరువాత ఆ లేడిపిల్ల మిగిలిన గొర్రెపిల్లలతో కలిసి ఆడుకునేది. అయితే అది పెద్దిది కాగానే దానిలో మార్పుల వచ్చాయి. దీంతో సదరు



మహిళ ఆ లేడిని అటవీశాఖ అధికారులకు అప్పగించింది.

## కార్తీక్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టాలి: బంధువులు



హైదరాబాద్: ప్రేమించలేదని సంధ్యారాణిపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన నిందితుడు కార్తీక్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సంధ్యారాణి ప్రాణాలను పొట్టనబెట్టుకున్న కిరాతకుడు కార్తీక్‌ను కఠినంగా శిక్షించాలని సంధ్యారాణి కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అతన్ని కూడా పెట్రోల్ పోసి తగలబెట్టాలని గట్టిగా కోరుతున్నారు. సంధ్యారాణి సజీవ దహనం నేపథ్యంలో నగరంలో మహిళల భద్రతపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. పోలీసులు మాత్రం దీనిని ప్రత్యేక ఘటనగా చూడాలని, నగరంలో మహిళల భద్రతకు ఇది ముడిపెట్టకూడదని అంటున్నారు.

ప్రేమోన్మాది కార్తీక్ నిప్పంటించడంతో తీవ్రంగా గాయపడిన బాధితురాలు సంధ్యారాణి తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. గురువారం జరిగిన దాడి తర్వాత 80 శాతం కాలిన గాయాలతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో ప్రాంతంలో కన్నుమూసింది. దీంతో హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చిన లాలాపేట్ పోలీసులు నిందితుడు కార్తీక్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలోని వాటితోపాటు మరికొన్ని సెక్షన్లు జోడించారు.

## శాపం ఉన్న నగరంలోకి నేడే యోగి అడుగు

నోయిడా : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎట్టకేలకు నోయిడాలో అడుగుపెడు తున్నారు. ఇతర నాయకుల మాదిరిగా కాకుండా ఎలాంటి పునరాలోచన లేకుండా ధైర్యంగా ముందుకు వెళు తున్నారు. నోయిడాలో కొత్త మెట్రో రైలు సోమవారం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ కూడా హాజరు అవుతున్నారు. అయితే, నోయిడాకు శాపగ్రస్త పట్టణం అని పేరుంది. ఉత్తరప్రదేశ్ అధికారంలో ఉండి ఆ ప్రాంతంలో అడుగుపెట్టిన నేతకు తిరిగి అధికారం దక్కదని నానుడి.

ఇది నిజమేనేమో అన్నట్లుగా మాయావతి కూడా ఈ నగరంలో అడుగుపెట్టి అధికారం కోల్పోయారు. మరోపక్క, అఖిలేష్ మాత్రం ఈ శాపానికి భయపడి అక్కడ అడుగుపెట్టలేదు. కానీ, యోగి మాత్రం వెళ్లాలనే నిర్ణయించుకున్నారు. మోదీ కూడా మెట్రో ప్రారంభానికి వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించేందుకు



యోగి నేడు నోయిడాలో అడుగుపెడుతున్నారు. దీంతోపాటు నేడే నోయిడా సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించనున్నారు. యోగి వస్తున్న నేపథ్యంలో దాదాపు 1,500మంది పోలీసులను మోహరించారు. ఇక మోదీ వచ్చే రోజు మొత్తం 5000 మంది పారా మిలిటరీ బలగాలను ఉపయోగించనున్నారు.

## కవి సమయం

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్
సెల్ నెం:9849213779

## పంచాంగం

మాసం : ధనుర్మాసం; తిథి : షష్టి రా.8.57; శతభిషం రా.7.51; వ.రా.2.28ల 4.07. | ఆదివారం 24-12-2017

**మేషం :** అంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రులతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

# నర్మదా, సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్



## సంకీర్తన

మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తున్న పవిత్ర జీవ నది నర్మదా. నర్మదాతో పాటుగా సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్. ఉత్తర భారతాన్ని దక్షిణాది విడగొడుతున్న పర్వత సానువైన వింధ్యలోని ప్రాంతం అమర్‌కంటక్. హిందువులు పవిత్ర క్షేత్రంగా పేర్కొనే దానిలో అమర్‌కంటక్ ఒకటి. అన్ని నదులు కంటే భిన్నంగా తూర్పు నుంచి పడమరకు ప్రవహించే అతిపెద్ద నదుల్లో ఒకటి నర్మదా. ఇక్కడే ఉద్భవించిన సోన్ నది మాత్రం తూర్పు ముఖంగా ప్రవహిస్తుంది. అడవుల మధ్య ఉన్న ప్రాంతం కావడంతో పచ్చదనంతో కళకళలాడుతుంది అమర్‌కంటక్. మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌ల మీదగా 1,312 కి.మీ. మేర ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. నర్మదా సంగమ ప్రాంతం గుజరాత్‌లోని భారూచ్‌కు 50 కి.మీ. దూరంలో ఉంది. మనదేశంలో ఐదో అతిపెద్ద నది నర్మదా. దేశంలోని అన్ని నదులు తూర్పు వైపుకు ప్రవహిస్తుంటే నర్మదా, తపతి, మాహిలు మాత్రం పడమర దిశగా ముందుకు సాగుతాయి. నర్మదా నది వల్ల ఎక్కువ లబ్ది పొందేది మధ్య ప్రదేశ్. నర్మదకు 41 ఉపనదులు ఉన్నాయి. సాత్పూరా పర్వత శ్రేణిలో జన్మించినవి 22 నదులు కాగా, మిగిలిన 19 నదులు వింధ్య లోవి. భారతదేశం లోని పవిత్ర పంచ జీవ నదుల్లో నర్మద ఒకటి. మిగిలినవి గంగా, యమునా, గోదావరి, కావేరి. విష్ణు పాదోద్భవి అయిన పవిత్ర గంగానదిలో ప్రతి ఏడాది కోట్లాది జీవరాశులు స్నానం చేయటంవల్ల అపరిశుభ్రం అవుతుంది. గంగా మాత తిరిగి పవిత్రంగా మారాలంటే నర్మదలో స్నానం చేయమని పరమ శివుడు ఆమెను ఆదేశించాడు. నర్మదా నది పవిత్రత, ప్రాముఖ్యత గురించి రామాయణం, మహాభారతాలతో పాటుగా వాయు, స్కంధ పురాణాల్లో వివరించారు.

**ప్రముఖ పుణ్యక్షేత్రాలు**

**అమర్‌కంటక్**

నర్మదా నది జన్మించిన ప్రాంతం అమర్‌కంటక్. వింధ్యా-సాత్పూరా పర్వత శ్రేణులను కలిపే మైకాల్ పర్వతాల్లోని ప్రాంతం అమర్‌కంటక్. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 1067 మీటర్లు ఎత్తున ఉంది. ఇక్కడ ఉన్నటువంటి నర్మదా నది దేవాలయాన్ని నాగపూర్ భోన్స్‌లే రాజులు నిర్మించారు. బాఘేల్, కల్చూరీ వంశ రాజులు అమర్‌కంటక్‌లో అనేక దేవాలయాలు నిర్మించారు.

**ఓంకారేశ్వర్**

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి ఓంకారేశ్వర్. ఇక్కడ వెలసిన శివుడు పేరు ఓంకారేశ్వరుడు.

**మహేశ్వర్**

దక్షిణ అవంతి రాజ్య పరిధిలోని ప్రాంతం మహిషసతి. మహాభారతం, రామాయణంలలో దీని గురించి ప్రస్తావన ఉంది. ఇక్కడి దేవుడి పేరు మహేశ్వరుడు. మహిషసతిని ప్రస్తుతం మహేశ్వర్‌గా పిలుస్తున్నారు.

**ఎలా చేరుకోవాలి**

విమాన మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ.) సమీపంలోని విమానాశ్రయాలు.

రైలు మార్గం : పెండ్రా రోడ్ సమీపంలోని రైల్వే స్టేషన్. అమర్‌కంటక్ నుంచి 42 కి.మీ. దూరంలో ఉంది పెండ్రా రోడ్. కత్ని-బిలాస్‌పూర్ మార్గంలో ఉంది పెండ్రా రైల్వే స్టేషన్.

రహదారి మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ).

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# గిరిజనులకు శతశాతం రాయితీపై కోడిపిల్లలు

## పశువైద్యాధికారి కె.రాజేష్

కొయ్యూరు : ఆదివాసీ గిరిజనులకు శతశాతం రాయితీపై మన కోడి పథకం ద్వారా కోడి పిల్లలను పంపిణీ చేయనున్నట్లు రాజేంద్ర పాలెం పశువైద్యాధికారి కె.రాజేష్ తెలిపారు. ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి వీలుగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. రూ.4560 విలువైన పథకంలో ఇప్పటి వరకు లబ్ధిదారుడు రూ.810 చెల్లించగా, మిగిలిన 3,750 పశు సంవర్ధకశాఖ భరించి కోళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. అయితే లబ్ధిదారుని వాటాగా చెల్లించే సొమ్మును ఐటిడిఎ పిఒ ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. ఫలితంగా ప్రస్తుతం మన కోడి పథకం శతశాతం రాయితీపై అందనుందని ఆయన తెలిపారు. ఈ యూనిట్లు కావాల్సిన వారు సమీప పశువుల ఆసుపత్రుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ రేషన్ కార్డుల నకళ్లు అందజేయాలని చెప్పారు. ఏడాదిలో ఎనిమిది కిలోల బరువు పెరిగి సుమారు 180 గుడ్లను పెట్టే ఈ గిరిరాజా కోళ్లు గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

రావికమతం : కొత్తకోటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డిసిసిబి డైరెక్టర్ సంఘ అధ్యక్షులు గుమ్మిడు సత్యదేవా, ఉపాధ్యక్షుడు గట్రెడ్డి వెంకటరావులు కొనుగోలు ప్రారంభించారు. రైతుల్ని ఆదుకోవాలన్న సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలసంస్థ ధాన్యం కొనుగోలు సంఘాలు ద్వారా చేపట్టిందన్నారు. దీని వల్ల రైతులు ప్రైవేటు వ్యాపారుల బారిన పడకుండా కాపాడామన్నారు. సంఘానికి ధాన్యం ఇచ్చిన నాలుగు రోజుల్లో వారి సొమ్ము నేరుగా రైతు బ్యాంకు ఖాతాలకు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మాజీ సర్పంచ్ గాలి రమణబాబు, సంఘ సిఇఒ గుర్రాల రఘు, వ్యవసాయశాఖ అధికారులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదు




హెచ్చరిక బోర్డులను ప్రారంభిస్తున్న సిఐ ప్రభాకర్

మాధవధార : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని ఎయిర్‌పోర్టు జోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌వి.ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మాధవధారలో హెచ్చరిక బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదూ ఎయిర్ పోర్టు జోన్‌లో సూమారు 40కు పైగా హెచ్చరిక బోర్డులను ఎర్పాటు చేసిన్నట్లు తెలిపారు. మాధవధార ప్రాంతంలో ఎటువంటి సాంఘిక కార్య కలాపాలకు పాల్పడకూడదని అన్నారు. మాధవ ధారలో దేవాలముల పవిత్రను కాపాడాలని అన్నారు. ఈ ప్రాంతంలో బహిరంగా మల, మూత్ర విసర్జనలు చేయ్యాకూడదని అన్నారు. అటువంటి వ్యక్తులు చట్టరిత్య నేరస్తులుగా పరిగణింపబడతారని అన్నారు. అనంతరం మాధవస్వామి దేవాలయంలో మాధవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండు రంగారావు, ఎయిర్‌పోర్టు జోన్ కానిస్టేబుల్ పప్పల వరహనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారు పునరుద్ధరణకు నడుం బిగించిన ఎమ్మెల్యే...



ఆధునిక రైతు బజారు స్లాబును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం: చోడవరం పట్టణంలో సుమారు నాలుగు కోట్ల రూపాయిల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక రైతు బజారు మొదటి ఫ్లోరుకు శనివారం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు కొబ్బరికాయి కొట్టి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బజారు నిర్మాణంపై ఎటువంటి అపోహలు వద్దన్నారు. చోడవరం నియోజకవర్గంలో తన చేతుల మీదుగా ప్రారంభించిన ప్రజా సంక్షేమ పథకాలన్నింటిని సకాలంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉండ గానే మరిన్ని ప్రజోప యోగ కరమైన పనులను చేపట్ట నున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కనిశెట్టి సన్యాశిరావు(మత్స్యరాజు), ఎం.పి.పి గూనూరు కొండతల్లి సత్యనారాయణ, సర్పంచు దొమ్మేశి అప్పలనర్స గిరి, ఎం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

# దక్షిణ మండల పోటీలకు గీతం మహిళా బాస్కెట్ బాల్ జట్టు

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

జట్టు కెప్టెన్‌గా కె.శక్తి వ్యవహరిస్తారని, సభ్యులుగా టి.ప్రియాక, పి.రవళి, ప్రియాక రావల్, ఎమ్.నోమిక రెడ్డి, పి.అక్షర, నిషా దాశ్, నౌపుర్ బాత్కర్, టి.హరిక, ఎస్.చంద్ర ఉంటారని పేర్కొన్నారు.చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో డిసెంబరు 26 నుంచి 29వ తేది వరకు జరిగే పోటీలలో గీతం జట్టు పాల్గొంటుందన్నారు. జట్టు మేనేజర్‌గా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ డైరక్టర్ పి.జయలక్ష్మి వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు సభ్యులకు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు అభినందనలు తెలిపారు.

# శ్రీచైతన్యలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



వేషధారణలో విద్యార్థులు

నర్సీపట్నం : పాపులను సహితం రక్షించేవాడు లోకరక్షకుడు, కరుణామయుడు దయాసీలి మా యేసయ్య అని శ్రీ చైతన్య చిన్నారులు అన్నారు. పాఠశాలకు డిసెంబరు 25 సెలవు కారణంగా నేడు స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో క్రిస్టమస్ వేడుకలు అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ పి.ప్రకాశరావు దేవుని వాక్యోపదేశంతో కార్యక్రమాన్ని ప్రారంభించి క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ యేసు మానవాళికి ఆదర్శ ప్రాయుడని, ఆయన వాక్యాలను విద్యార్థులు గుర్తు చేసుకోవాలని సలహా ఇచ్చారు. తరువాత విద్యార్థులు యేసు ప్రార్ధనా గీతాలను ఆలపించారు.

తదనంతరం నాలుగు, ఐదు తరగతి విద్యార్థులు ఏసు జన్మదిన వృత్తాంతాన్ని నాటిక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన జంగల్‌బెల్స్, వింతయిన తార, క్రీస్తు నేడు పుట్టెను పాట, గొర్రెల కాపరి, ఏరోదురాజు, జ్ఞానులు, యాజకులు వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇన్‌చార్జి మైథిలీ, సురేంద్ర, సత్యప్రభ, డీన్ సంతోష్ పాల్గొన్నారు.

# హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

## ఎఎంవిఐ ఎస్.సత్యనారాయణ



డ్రైవర్లతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

నర్సీపట్నం : వాహనచోదకులు సమయపాలన పాటించడంతో పాటు హెల్మెట్ సీట్‌బెల్టును వినియోగించడం వలన ప్రమాదాలు నివారించుకోవచ్చునని అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సత్యనారాయణ చెప్పారు. స్థానిక వాహన తనిఖీల ప్రాంగణంలో శనివారం ఆయన వాహన సామర్ధ్య తనిఖీలు, టూవీలర్, 4వీలర్ డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ర్యాష్‌డ్రైవింగ్ చేయరాదన్నారు. ఆటోల్లోను, ఇతర వాహనాల్లోను పరిమితికి మించి పాసింజర్లను ఎక్కించడం ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రతీ వాహనంలోను ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ లోపల చెవి దగ్గర సెల్ పెట్టి మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం మంచిపద్దతి కాదన్నారు. వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. బండిలో రికార్ట్స్ భద్రపరచుకోవాలన్నారు. ట్రాన్స్‌పోర్టు శాఖ ప్రమాదాలు నివారణకు అనేక రకమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందన్నారు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. హెల్మెట్, రికార్డులు లేకపోతే కనీసం 2500 అపరాద రుసుం వసూలు చేస్తున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది సుమారు 7వేల మంది ప్రమాదాల్లో మరణించగా మరో 10వేల మంది గాయాలపాలయ్యారని పేర్కొన్నారు. ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ప్రభుత్వం తరపున 10లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం ప్రమాదాలు నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు.

# ఏసుప్రభువు ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో అనందపడేవారు

## వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజవర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి, ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్



క్రిస్‌మస్ కేక్‌ను కట్ చేస్తున్న లాస్య

మాధవధార : ఎసుప్రభువు ప్రజలకు సేవ చేయ్యడంలోనే ఎంతో అనందపడేవారని అటువంటి సేవకునికి మంచి కార్యక్రమాలు చేయ్యడం ఎంతో అభినందనీయమని ముఖ్య అతిధులుగా విచ్చేసిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజవర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి, ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మురళీనగర్ అవరణలో వర్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీ చర్చ్ ఎసుప్రభు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి కుమార్తె లాస్య కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వివిద రోగాలతోను, బాధలలోను ఉండే ప్రజలను ఉచితంగా సేవలను అందంచడంలోను నిజమైన సంతృప్తి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ విరేంధ్రయాదవ్, శ్రీనివాస్‌పాల్, డాక్టర్ శ్రీనివాస్, ఇసాక్, సోని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకారం అందించాలి

యలమంచిలి రూరల్ : ప్రజలు చైతన్యవంతులైనప్పుడే గ్రామాలు పురోభివృద్ధి దిశగా పయనిస్తాయని, ప్రతి యువకుడు తన సొంత గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేయాలని గ్రామీణ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు గొన్నా బత్తుల శివ అన్నారు. మండలంలో పద్మనాభరాజుపపేట గ్రామంలో ఇటీవల స్థాపించిన గ్రామీణ స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్‌ను పురస్కరించుకొని పేదలకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు సంస్థ అండగా ఉంటుందన్నారు. ఎవరైనా తమ పిల్లలను స్థోమత లేకపోతే తమ సంస్థ విద్య నందిం చేందుకు, అత్యవసర వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించేందుకు తమ సంస్థ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో గొన్నాబత్తుల శివ, సంస్థ కార్యదర్శి జెర్రిపోతుల వెంకటరావు, ఎడ్లసతీష్, కె.జోగారావు, ఆర్.శేషు, వై.కోటి, పి.గణపతి, వై.శ్రీను పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు



పరవాడ:పరవాడ మీదగా బొగ్గులారీల రాక పోకలను నిషేధించాలనిడిమాండ్ చేస్తూ అఖిలపక్షం అధ్వర్యంలో శనివారము మూడోరోజుమండలపరిషత్ కూడలిలో రిలే నిరహర దీక్షలు చేపట్టారు. ముందగా దీక్షలనుఅఖిలపక్షనేతలు మోటూరు సన్యాశినాయుడు, బొద్దపుశ్రీను, పైల హరేష్, వెన్నెలసన్యాశిరావు, బొద్దపు చిన్నారావు, కె.యస్ ఎ రామయ్య నాయుడు, కొనరామరావు, పి.మాణిక్యం, గనిశెట్టిసత్య నారాయణ ప్రారంబించారు. సమస్యను పరిష్కరించకపోతే తీవ్రస్థాయిలో దీక్షలుచేపడతామని అన్నారు.

# స్వచ్ఛ బ్రాండిక్స్




అచ్యుతాపురం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి అన్నారు. శనివారం దొరస్వామి ఆద్వర్యంలో బ్రాండిక్స్ పరిశ్రమ మెయిన్‌గేట్‌కి 2 కిలోమీటర్ల మేర పరిసరాలు పరిశుభ్రం చేసారు. ఈ సంధర్భంగా దొరస్వామి మాట్లాడుతూ స్వచ్ఛ బారత్ స్ఫూర్తితో స్వచ్ఛ బ్రాండిక్స్ కార్యక్రమం చేపట్టామని దీనిలో భాగంగా ప్రతి శనివారం పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం చేపడతా మన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఉచిత వైద్య శిభిరాలతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా స్వచ్ఛ బ్రాండిక్స్ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ పరిశ్రమ సిబ్బందితోపాటు, హౌస్ కీపింగ్ తదితరులు పాల్గొన్నారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
98487 31118

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

# నూతన టెక్నాలజీతో ఈఎన్‌టీ శస్త్ర చికిత్స



విశాఖపట్నం : క్లోబేషన్ టెక్నాలజీతో చెవి, ముక్కు, గొంతు, రక్తం, నొప్పి లేకుండా ఆపరేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని పినాకిల్ ఆసుపత్రి సర్జన్ డాక్టర్ రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆరిలోవలోని ఆసుపత్రి ఆవరణలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాన్సిల్స్, అడినాయిడ్స్, స్నోరింగ్ సర్జరీలు తమ ఆసుపత్రిల్లో ప్రత్యేక విభాగాల్లో సేవలందిస్తు న్నామన్నారు. ఇఎన్‌టి సమస్యలతో రోగులకు వివిధ శస్త్రచికిత్సలు నిర్వహించి అనేక ఉత్తమ ఫలితలను సాధించామని ఆనందం వ్యక్తం చేశారు.

# పరకాలకు డిమాండ్

రోలుగుంట : రైతులు వరికుప్పలు నూర్చేందుకు పరకాలను డిమాండ్ పెరిగింది. మండలంలో వరి కోతలు పూర్తయి కోసిన పంటను రైతులు కుప్పలు పెట్టుకున్నారు. సంక్రాంతి దగ్గర పడటంతో కుప్పలు నూర్చి చేను నుంచి వరి(ధాన్యం) పంట సేకరణలో రైతులు నిమగ్నమయ్యారు. గతంలో విశాలంగా ఉన్న ప్రాంతాన్ని పేడతో అలికి కళ్లాలుగా తయారు చేసుకొని రైతులు ఒకరికొకరు సాయంగా నూర్పులు చేసుకునే వారు. ఇప్పుడు కొన్నేళ్లుగా విధానం మారింది. కళ్లాలలోనే కాకుండా వరి చేను కోసిన పంట భూముల్లోనే కింద పరకాలు వేసుకొని వీటిపై చేనువేసి ట్రాక్టర్లతో నూర్పులు చేస్తున్నారు. దీంతో గుంటూరుకు చెందిన వ్యాపారులు ఈ పరకాలను ఇక్కడకు తీసుకొచ్చి ఒక్కో పరకా రూ.15లకు అద్దెకు ఎకరాకు 15 పరకాలను సరఫరా చేస్తున్నారు. రూ.50వేలు పెట్టుబడి పెట్టి ఇక్కడకు పరకాలు తీసుకొచ్చి అద్దెకు ఇస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు.

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
**Gr.& 1st Floor, Sri Narayana Bhawan,**
**Sai Baba Street, Dabagardens,**
**Visakhapatnam-530 020.**

**NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FROM TIME TO TIME**

**S.A. No.397 OF 2017**

**Between:**
Velagala Yogita Reddy,
D/o. Sri.Velagala Vijay Kumar Reddy,
Door No.16-11-509, Flat No.105, Sailaja Emarald,
Dilsukh Nagar, Hyderabad. ...Applicant

**And:**
1. Sri.Nunna Veera Venkata Narasimha Murthy, S/o.N.Lakshmana Swamy, Sri Soudha, Door No.46-15-30, Danvayeepeta, Rajahmundry, East Godavari District-533 101.
2. Sri. Veerapaneni Venkateswara Rao, Door No.13-68, Yadav Nagar, Malkajgiri, Hyderabad, Rangareddy District.
3. Sri. Maddipoti Satyanarayana Chowdary, Door No.4-63, Bommuru Village, Rajahmundry Rural, East Godavari District.
4. Showbhagya Projects Pvt., Ltd., Rep.by its Managing Director, Sri.Chinnam Naga Venu Venkata Satyanarayana Reddy, Residing at Door No.8-336-Showbhagya Nilayam, Ravulapalem, East Godavari District. ...Respondents

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security interest Act, 2002 has been filed before this Tribunal (A copy of application is enclosed).

Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before **this Tribunal on 02-01-2017 At 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.

By Order of Tribunal
Registrar,
DRT, Visakhapatnam.

## పట్టు వస్త్రాల తయారీపై
# పట్టుబిగించిన కేంద్ర పట్టు మండలి




పెద్దాపురంః పట్టు పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నదని కేంద్ర పట్టు మండలి చైర్మన్ హనుమంతప్ప అన్నారు. స్థానిక పట్టు మండలి కార్యాలయంలో శనివాం ఉదయం స్థానిక విలేకరులతో హనుమంతప్ప మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో మల్బరీ, ఇరి, మూగ, తత్సరి నాలుగు రకాల ఉత్పత్తులు ఉన్నాయని ఇది దేశం మొత్తం మీద 20 నుండి 30 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ని చేయుచున్నామని, అన్నారు. దేశంలో 300 బ్రాంచిలు ఉన్నాయని, తూర్పు గోదావరి జిల్లాలో మూడు బ్రాంచీలు కలవని, చేబ్రోలు, గొల్లప్రోలులలో దీనిపై అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు శిక్షణ ఇవ్వబడినదని అన్నారు.

ముఖ్యమైన వరి, చెరకు, పంటకంటే ఈ పంటల వలన 20 దినాలలో అధిక లాభం పొందవచ్చునని, దీనివలన ఒక ఎకరానికి పట్టుపరిశ్రమ ద్వారా 4 లక్షల ఆదాయం పొందవచ్చునని, తెలిపారు. దేశంలో 8 వేలమంది ఉద్యోగులు ఈ సంస్థలో పని చేస్తున్నారని, 700 మంది శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కలిగిస్తున్నారని హనుమంతప్ప తెలిపారు. పట్టు పరిశ్రమ మిషన్లు సబ్సిడీపై అందజేసి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

దీనిని రైతులు సద్వినియోగం చేసుకుని ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా అధిక లాభం పొందాలని కోరారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ శంతనబాబు, డాక్టర్ అశోక్ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అనంతరం స్థానిక ది పెద్దాపురం కాటన్ & సిల్క్ చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘానిన కె.ఎం.హనుమంత రాయప్ప సందర్శించారు. ఈ సందర్భంగా పాల్గొన్న చేనేత సహకార సంఘ సభ్యులకు పట్టు పరిశ్రమపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్, ఆప్కో డైరెక్టర్ ముప్పన వీర్రాజు, అధ్యక్షుడు తూతిక సత్యనారాయణ, గంగరాజు, అచ్చారావు, ఆదినారాయణ, చంద్రశేఖర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజును విమర్శించే హక్కు ఎవరికీ లేదు : మాలకొండయ్య



కాకినాడ : భారతీయజనతా పార్టీ జాతీయ నాయకుడు ,ఎమ్మెల్సీ సోము వీర్రాజును మిమర్శించే హక్కు ఏఒక్కరికీ లేదని...ఎవరైనా విమర్శింస్తే చూస్తూ ఊరుకోమని తూర్పుగోదావరి జిల్లా బాజాపా అధ్యక్షుడు మాలకొండయ్య హెచ్చరించారు.శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో పాత్రికేయులో ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మున్సిపల్ ఛైర్మన్, బొలిశెట్టి శ్రీనివాస్,వైస్ చైర్మన్ కిల్లాడ ప్రసాదులు మతి స్థిమ్మితం లేకుండా మాట్లాడు తున్నారన్నారు. సోము వీర్రాజు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని తమకేమైనా మానసిక పరిస్థితులు సరిగా లేకపోతే తామే ఛైర్మన్,వైస్ ఛైర్మన్‌లనుఆసుపత్రిలో చేర్చుతామన్నారు. సోము వీర్రాజు నాలుక కోస్తాం అంటూ వారు చేసిన అనుచిత వ్యాక్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. మిత్రపక్ష మైన తెదేపా మిత్రధర్మం విడిచి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తామూ దానికి సిద్దమేనన్నారు.సోము వీర్రాజుకు పార్టీ పటిష్టతతో పాటు కేంద్ర ప్రభుత్వ పధకాలు సక్రమంగా చేరుతున్నాయాలేదా... అంటూ తాను నిర్విరామంగా పని చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో బాజాపా సహకారం లేకపోతే ఏవిధంగా గెలిచేవారో ఒక్కసారి ఆలోచించాలన్నారు.రాష్టంలో తెదేపా అధికారంలో ఉందంటే అది బాజాపా బిక్షేనన్నారు.పెద్దనోట్ల రద్దు పై తెదేపా నాయకులు మాట్లాడేముందు రద్దు చేయమని నేనే సలహా ఇచ్చానని తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్వయంగా ప్రకటించిన విషయం గుర్తెరిగి తెదేపా శ్రేణులు మాట్లాడాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పధకాలు దెదేపా జేబులో పధకాలు అన్నట్లు వారికి ఇష్టం వచ్చినవారికి మంజూరు చేసుకొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.మంత్రి మాణిక్యాల రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక్క జిల్లాలోనే తాము ఇబ్బందిపడి పోతున్నామంటూ తెదేపా వారు అనడం విడ్డూరంగాఉందన్నారు. 13జిల్లాల్లో మాకెంత ఇబ్బంది ఉందో ఒక్కసారి ఆలోచించాలన్నారు.2జీ స్కాంలో నిర్ధోషులుగా బయట పడ్డామంటూ సంబరాలు చేసుకొంటున్న కాంగ్రెస్ పార్టీకి మొసళ్ళ పండగ ముందుందన్నారు.కేసును ఈ ఒపెన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆయిల్ మాఫియాకు కాకినాడ రూరల్, సిటీ ఎమ్మెల్యేలు సరోక్షంగా సహకరిస్తున్నారన్నారు.ఆయిల్ మాఫియాపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేవం ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. మిత్రధర్మానివిడచి తెదేపా నాయకులు,వైఎస్సార్‌పార్టీతో చేతులు కలపడంవలనే 9వ డివిజన్‌లో బాజాపా ఓటమిపాలైందన్నారు.అలాగే మూడు సీట్లలో తెదేపా స్వతంత్ర అభ్యర్ధులకు మద్దతిచ్చి వారిని గెలిపించుకొని బిజెపిని ఒడించారన్నారు.ఇకనైన కుటిల రాజకీయాలు మాని మిత్రధర్మాన్ని పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో బాజాపా నాయకులు వేటుకూరి సూర్యనారాయణ,పైడా బావన ప్రసాద్,కృష్ణ గోపాల్‌లునాని, నగర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ పెండెం సత్యనారాయణ సదనాని ,వాడపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడికి నిరసనగా వైకాపా నిరసన



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో వైసీపీ నేతల ఆద్వర్యంలో విశాఖజిల్లా పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో దళిత మహిళపై జరిగిన అత్యాచారానికి నిరసననగా వైసీపీ శ్రేణులు స్దానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ముందుగా వైసీపీ పార్టీ దళిత నేతలు అంబేద్కర్ విగ్రహనికి క్షిరాభిషేకం చేసి నివాళులు అర్పించి వినతి పత్రాన్ని అందజేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు దళితులుపై చూపిస్తున్న వివక్షతను ఖండిస్తూ వారుచేస్తున్న దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులను వెంటనే శిక్షించి బాధితురాలును ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారముతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి దాడికి పాల్పడిన నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి నిర్బయకింద అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు.

అనంతరం ధర్నా చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆయన దిష్టిబొమ్మను దహనం చేసారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శెట్టిబత్తుల. కుమార్ రాజా,దడాల. సతీష్, తాడి.సత్యనా రాయణ, బత్తుల.రవికుమార్, తాటిపాక.కృష్ణ, సరమర్ల.మోషేరావు,కొండపల్లి. అప్పారావు, దోమాడ.రాంబాబు,ఆర్లి.సూరిబాబు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం
# చాలా బాధాకరం

యానాం : భారతదేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు యానాం వస్తున్నారని అధికారులు ప్రజాధనాన్ని టెండర్ల రూపంలో దుర్వినియోగం చేయడం చాలా బాధాకరమని శ్రీ సుంకర స్వామినాయుడు వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సుంకర కార్తీక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. జినవరి 6, 7, 8 తేదీలలో యానాంలో జరగనున్న ప్రజా ఉత్సవాలు ఫల పుష్ప ప్రదర్శనకు ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు యానాం విచ్చేస్తున్నారని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రకటనలు జారీ చేశారన్నారు. అయితే ఈ వేడకలకు రావడం లేదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణ సామికి, మంత్రి మల్లాడి కృష్ణారావుకు ఈ నెల 12వ తేదీన ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు లిఖితపూర్వకంగా తెలియజేశారన్నారు. ఈ నెల 14వ తేదీన ప్రజా పనుల శాఖ ద్వారా ఉపరాష్ట్రపతి యానాం వస్తున్నారని కోట్లాది రూపాయల పనులను టెండర్ల ద్వారా పిలిచారన్నారు. ఉపరాష్ట్రపతి రానప్పుడు ఈ టెండర్లు పిలవడం దేనికని ప్రశ్నించారు.

ఈ పనులకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి లెఫ్టనెంట్ గవర్నర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నామన్నారు. పిలిచిన టెండర్ పనులను తక్షణం నిలిపివేయాలని కోరారు.

# బకాయి వేతనాలు చెల్లించాలి

తాళ్లరేవు : మండలంలో ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏపీ వ్యవసాయ శాఖ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి టేకుముడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలో ఉపాధి కూలీల బకాయి వేతనాలు 24 లక్షలకు పైగా ఉన్నాయని అన్నారు. వేతనాలు అందక కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీలకు గునపాలు, టెంటెలు వచ్చినప్పటికీ పంపిణీ చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని, వీటిని వెంటనే పంపిణీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో డి. అదృష్ణదీపకుడు, ఎం. తణుకురాజు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, పలువురు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జన నివాసాలు, విద్యా సంస్థల మధ్యలో మద్యం షాపులు వద్దు
# స్థానిక మహిళలు, విద్యార్థినులతో రాస్తారోకో



కంచరపాలెం : జన నివాసాలు, విద్యా సంస్థలు, దేవాలయాలకు దగ్గరలో మద్యం దుకాణాలు నెలకొల్పరాదని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు, ఎక్సైజ్ అధికారుల మద్దతుతో మద్యం వ్యాపారాలు నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగానే వ్యాపారాలు సాగిస్తున్న సంగతి జగద్వితమే. గ్రేటర్ విశాఖ 37వ వార్డు హైవేను ఆనుకుని కంచరపాలెంలో గల ఇందిరానగర్-5 మద్యం దుకాణాన్ని నెలకొల్పేందుకు మద్యం వ్యాపారి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే విషయం తెలుసుకున్న స్థానిక మహిళలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు స్థానిక యువ నాయకుడు నీలి రవిని ఆశ్రయించగా తక్షణమే స్పందించిన నీలి రవి నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఉండరాదని ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమానికి మహిళలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు పూర్తి సంఘీభావాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైకాపా స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ శ్రీదేవి వర్మ మాట్లాడుతూ మద్యం తాగడం వల్ల ఎందరో పేదల బతుకులు బుగ్గిపాలవుతున్నాయన్న విషయం తెలిసి కూడా ప్రభుత్వం దగ్గరుండి జనావాసాల మధ్యనే మద్యం దుకాణాలు ఎలా తెరిపిస్తోందని ఘాటుగా విమర్శించారు.

అధికారంలోకి రాగానే మద్య నిషేధాన్ని అమలు చేస్తామన్న తెలుగుదేశం పార్టీ అధికార పీఠమెక్కగానే మద్యం ద్వారా రాష్ట్రానికి వస్తున్న ఆదాయాన్ని వదులుకోలేక మద్యం దుకాణాలకు మరిన్ని టెండర్లు పిలిపించి బార్లా తెరిచారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు మహిళా ప్రెసిడెంట్ కొల్లి రమణమ్మ, సిటీ సెక్రటరీ ఝాన్సీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి, పి. గణేష్, తదితరులు పాల్గొన్నారు.



**పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు రాజకీయాల్లోకి వచ్చి 28 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన మల్లాడి అభిమానులు, నాయకులు**

# పంతం నానాజీకి అభినందనలు



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పంతం నానాజీ నియమితులై సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసీసీ జనరల్ సెక్రటరీ గిడుగు రుద్రరాజు,నులుకుర్తి వెంకటేశ్వరావు, పంతం ఇందిర, ఆకుల వెంకటరమణ,మచ్చా అప్పాజీ ,ఎస్సీసెల్ మహిళా నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి బోనం బాస్కర్,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు నానాజీని పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిచిపెట్టారు.

# 12మంది వ్యాపారులకు షోకాజ్ నోటీసులు



యానాం : మునిసిపాలిటీ చెల్లించవలసిన అద్దె బకాయిలు చెల్లించని 12 మందికి మునిసిపాలిటీ శాఖాదికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. శనివారం ఉదయం స్థానిక కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌లలోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దెకుంటున్న 12 మంది వ్యాపారులు అద్దెలు చెల్లించకుండా కాలయాపన చేయడంపై మునిసిపల్ కమిషనర్ గౌరీ సరోజిని షాపు యజమానుల వద్దకు వెళ్లి అద్దెలు చెల్లించాలని కోరారు. వారు అద్దెలు చెల్లించడానికి వ్యవధి కావాలని కోరడంతో అక్కడికక్కడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కొంతమంది నోటీసులు తీసుకోవడానికి నిరాకరించడంతో షాపులకు నోటీసులు అంటించారు. మరో ఐదు రోజుల్లో అద్దె బకాయిలు చెల్లించకపోతే షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి అద్దెలు చెల్లించకుండా షాపులు వినియోగించుకుంటున్న వారిప చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ జెఈ మనోహర్, అర్జునరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొండకర్లలో క్రిస్మస్ కానుకల పంపిణీ



అచ్యుతాపురం: క్రైస్తవులు క్రిస్మస్ పండగను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్నారని జన్మభూమి కమిటీ మెంబర్ గుడువాడ జైకుమార్ అన్నారు. శనివారం కొండకర్ల గ్రామంలో క్రైస్తవులకు క్రిస్మస్ పండగ సందర్భంగా ఆయన క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుంచా రమణ, ముసిలి నాయుడు, విఆర్ఒ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# చిత్రభాను

## విజయ్ దేవరకొండ.. మళ్లీ ఊహించని సర్‌ప్రైజ్..



అర్జున్ రెడ్డి పాత్రలో విజయ్ దేవరకొండ నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌ను షేక్ చేసిన ఆ సినిమాతో విజయ్ తనకంటూ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పరుచుకున్నాడు. సినిమాలతోనే కాదు, వ్యక్తిగతంగాను అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు విజయ్. అర్జున్ రెడ్డి సమయంలో రోడ్డుపై తన బొమ్మ అభిమానాన్ని చాటుకున్న ఫైన్ ఆర్ట్స్ స్టూడెంట్స్‌ను తాజాగా విజయ్ కలుసుకున్నాడు. ఆ విశేషాలు మీకోసం.. అర్జున్ రెడ్డి హిట్ తర్వాత కొంతమంది ఫైన్ ఆర్ట్స్ స్టూడెంట్స్.. రోడ్డుపై రంగులతో విజయ్ దేవరకొండ చిత్రాన్ని గీశారు. తన పట్ల అభిమానాన్ని చాటుకున్న విద్యార్థులను సర్ ప్రైజ్ చేయడానికి వెళ్లాడు విజయ్. ముందస్తు సమాచారం ఇవ్వకుండా నేరుగా క్యాంపస్ లోకి ఎంట్రీ ఇచ్చి వారిని ఆశ్చర్యానికి గురిచేశాడు. ఫైన్ ఆర్ట్స్ స్టూడెంట్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన విషయాన్ని విజయ్ దేవరకొండ తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. దానికి సంబంధించిన వీడియోను కూడా పోస్టు చేశారు. 'నూతన సంవత్సరానికి నేను ఇక్కడ ఉండను. అందుకే అందర్నీ ఇప్పుడే కలిసి, హ్యాపీ చేసి వెళ్లిపోవాలి' అని ఆ వీడియోలో విజయ్ పేర్కొనడం విశేషం. వీడియోలో విజయ్ క్రేజీ లుక్స్‌లో కనిపించాడు. తలకు క్యాప్ పెట్టుకుని స్టూడెంట్స్ తో కలిసి సందడి చేశాడు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో వారికి గిఫ్టు ఇచ్చి మరింత సర్ ప్రైజ్ చేశాడు. విజయ్ ని చూడగానే యువకులంతా కేకలు, అరుపులతో హంగామా చేశారు. స్టూడెంట్స్ తో గడపడం అద్భుతంగా అనిపించిందని తెలిపాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం సావిత్రి బయోపిక్ 'మహానటి'తో పాటు, 'ఏ మంత్రం వేసావె', 'ట్యాక్సీవాలా', సినిమాల్లో నటిస్తున్నారు. తమిళంలో ఆనంద్ శంకర్ దర్శకత్వంలో మరో సినిమాకు కూడా కమిట్ అయ్యాడు. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనున్న ఈ సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు విజయ్. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించారు.

## కోలీవుడ్ ఫ్యూజులు అవుట్..



అనుకున్న టైమ్ కి రిలీజ్ చేస్తామో లేదోనన్న టెన్షన్ ఓవైపు.. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారేమోనన్న టెన్షన్ మరోవైపు.. ఇవి చాలనట్లు పైరసీ భూతం మరో పెద్ద తలనొప్పి. ఇన్ని ఒత్తిళ్లను అధిగమించి సినిమాను విజయ తీరాలకు చేర్చడం మామూలు విషయం కాదు. ప్రధానంగా పైరసీ భూతం ఇప్పుడు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీని పట్టి పీడిస్తోంది. తమిళ ఇండస్ట్రీకి ఈ సెగ గట్టిగానే తగులుతోంది. తమిళ రాకర్స్ పేరెత్తితే చాలు అక్కడి సినిమా వర్గాలు హడలిపోతున్నాయి. ఇలాంటి తరుణంలో ఓ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలు చిత్ర సీమను షాక్ తినేలా చేశాయి. ఒకింత ఆశ్చర్యానికీ గురిచేశాయి.. ఇంతకీ ఏంటా సంగతి అంటే..

తమిళ్ రాకర్స్ చాలా పేరున్న వెబ్ సైట్. ఇప్పుడు నేను తీసిన సినిమా వేలైక్కారన్.. ప్రపంచంలో కష్టపడి పనిచేసే ప్రతీ వ్యక్తి గురించి తీసింది. తమిళ్ రాకర్స్ కూడా చాలా కష్టపడుతారు. కాబట్టి ఈ ఒక్కసారికీ కొంచెం ఆలస్యంగా మా సినిమాను మీ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయండి' -వేలైక్కారన్ దర్శకుడు మోహన్. తమిళ్ రాకర్స్ చాలా పేరున్న వెబ్ సైట్. ఇప్పుడు నేను తీసిన సినిమా వేలైక్కారన్.. ప్రపంచంలో కష్టపడి పనిచేసే ప్రతీ వ్యక్తి గురించి తీసింది. తమిళ్ రాకర్స్ కూడా చాలా కష్టపడుతారు. కాబట్టి ఈ ఒక్కసారికీ కొంచెం ఆలస్యంగా మా సినిమాను మీ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయండి' -వేలైక్కారన్ దర్శకుడు మోహన్. జవాన్ పైరసీ పై దర్శకుడు ఫైర్ ! తమిళ ఇండస్ట్రీ షాక్: దర్శకుడు మోహన్ రాజా చేసిన కామెంట్స్ తమిళ ఇండస్ట్రీని షాక్ కు గురిచేశాయి. పైరసీకి వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విమర్శలకూ తావిచ్చే అవకాశం ఉంది. ఒకరకంగా మోహన్ రాజా కామెంట్స్ ను బట్టి.. తమిళ సినీ పరిశ్రమ పైరసీ మాఫియా చేతిలో ఎలా బంధీ అయిందో అర్థం చేసుకోవచ్చు. అది.. భ్రమే?: ఎటూ పైరసీ మాఫియాను కట్టడి చేయలేం కాబట్టే.. మోహన్ రాజా ఈ కామెంట్స్ చేసి ఉంటారని భావిస్తున్నారు. కనీసం ఇలాంటి అప్పీల్ ద్వారా సినిమా కాస్త ఆలస్యంగా పైరసీ అవుతుందని ఆయన నమ్ముతున్నట్లున్నారు. అయితే పైరసీ చేసేవాళ్లకు అంత జాలి, దయ ఉంటాయనుకోవడం దర్శకుడి భ్రమే అనుకోవాలేమో! కాగా, డిసెంబర్ 22న విడుదలైన ఈ సినిమాకు మంచి స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు 'కాస్త ఆలస్యంగా పైరసీ చేయండి' అన్న వ్యాఖ్యలు చేశారు. వేలైక్కారన్ విశేషాలు: తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా 'వేలైక్కారన్' సినిమా తెరకెక్కించారు మోహన్ రాజా. గతంలో 'తని ఒరువన్' సినిమా ద్వారా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన మోహన్ రాజా ఈ సినిమాను తెరకెక్కించడంతో వేలైక్కారన్ పై భారీ అంచనాలు ఉన్నాయి. దానికి తోడు కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన చిత్రం కావడం.. ఈ సినిమాకు మరింత బజ్ క్రియేట్ చేసింది. ఇంత ధీన స్థితా? పైరసీ మాఫియా ఉచ్చులో తమిళ సినీ పరిశ్రమ విలవిల్లాడుతోంది. కోట్లు పెట్టి తీసే సినిమాలు.. విడుదలైన మరునాడే పైరసీ అవుతుండటంతో నిర్మాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పైరసీ మాఫియాను హెచ్చరించడం పోయి.. బతిమాలుకోవాల్సి వస్తుండటం వారి ధీన స్థితికి అద్దం పడుతోంది. టాలీవుడ్ పరిస్థితి కూడా అంతే: ఇటీవల తెలుగులో విడుదలైన జవాన్ చిత్రాన్ని కూడా పైరసీ వదలని సంగతి తెలిసిందే. విడుదలైన మధ్యాహ్నానికే సినిమా నెట్టింట్లో దర్శనమివ్వడంతో.. నోట్లో మట్టి కొట్టారని దర్శకుడు వాపోయారు. పైగా.. అడిగినంత డబ్బు ఇవ్వకపోతే సినిమా పైరసీని బయటకు వదలుతామని నిర్మాతకే బెదిరింపులు రావడం పరిస్థితి ఎలా ఉందో చెబుతున్నాయి. టాలీవుడ్ నిర్మాతలు కూడా ఈ పైరసీ భూతంపై గట్టిగానే పోరాడాలని నిర్ణయించుకున్నారు.





## డబ్బిస్తాం.. అలా చేయమని అడిగారు


మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్ రిలీజ్ చేస్తున్నారంటే.. జనాలను ఆకర్షించడం కోసం ఆయా కంపెనీలు మార్కెటింగ్ జిమ్మిక్కులు ప్రదర్శిస్తుంటాయి. అందులో మరీ ముఖ్యమైనది.. దానికొక యాడ్ రూపొందించి ఓ స్టార్ ఫేస్ తగిలించడం. ప్రొడక్ట్ సంగతి పక్కనబెడితే.. ఆ స్టార్ వాల్యూ చూసే.. దాన్ని కొనుక్కోవడానికి సిద్దమైపోయేవాళ్లు చాలామందే ఉంటారు. తీరా అది నకిలీ అని తెలిశాక మోసపోయామని గ్రహిస్తారు. ఆ యాడ్స్ లో నటించే స్టార్స్ బాధ్యతారాహిత్యం కూడా ఇందుకు ప్రధాన కారణం. అయితే తాను మాత్రం అలాంటి దాన్ని కాదంటోంది హీరోయిన్ 'పూజా హెగ్డే'. ఓ ప్రముఖ సంస్థ ప్రతినిధులు ఇటీవల పూజా హెగ్డేను కలిసి తమ 'వెయిట్ లాస్ ప్రొడక్ట్'ను ప్రమోట్ చేయాలని కోరారట. ఇందుకోసం భారీ పారితోషికం కూడా ఆఫర్ చేశారట. అయితే పూజా మాత్రం సున్నితంగా ఆ ఆఫర్ ను తిరస్కరించారు. డబ్బు కోసం.. నేనలా చేయను: డబ్బు కోసం తాను ఏది పడితే అది చేయనని పూజా హెగ్డే చెబుతున్నారు. ట్యాబ్లెట్స్ వాడటం వల్ల బరువు తగ్గుతారని మిస్ గైడ్ చేయడం తనకిష్టం లేదని అంటున్నారు. ఒక నటిగా తాను చాలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని పూజా పరోక్షంగా చెప్పారనుకోవాలి. అదే బెటర్: రోజూ కనీసం 45నిమిషాలు వ్యాయామం చేయడం.. స్ట్రిక్ట్ డైట్, యోగతో లైఫ్‌స్టైల్ చేంజ్ చేసుకుంటే.. బరువు తగ్గడం పెద్ద విషయం కాదంటున్నారు. బరువు తగ్గడానికి సహజ పద్ధతిని అనుసరించడమే అన్ని విధాలా మేలు అని చెబుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సంగతి ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలంటున్నారు. పూజా హెగ్డే సినిమాలు: తెలుగులో పూజా హెగ్డే చేసిన 'ఒక లైలా కోసం', 'ముకుందా' వంటి సినిమాలు బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టినప్పటికీ.. డీజేతో మంచి హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ సరసన ఓ సినిమాలో నటిస్తున్నారు. అటు రాంచరణ్ రంగస్థలంలోను ఓ ఐటెం సాంగ్‌లో నటిస్తున్నారు.

## పెళ్లంటే భయం.. గాయత్రి



వర్ధమాన నటి గాయత్రి గుప్తా పదేళ్లుగా సినిమా పరిశ్రమలో ఉన్న రాని గుర్తింపు ఒక్క యూట్యూబ్ చానెల్ ఇంటర్వ్యూతో క్రేజ్ వచ్చింది. ఫిదా చిత్రంతో వచ్చిన క్రేజ్‌ను మరింత పెంచుకోవడానికే, ప్రచారం కోసమే మీడియాకు ఎక్కువలో కనిపిస్తుందనే ఆరోపణలపై గాయత్రి ఇటీవల ప్రముఖ టెలివిజన్ చానెల్‌తో ముచ్చటించింది. నటిగా కాకుండా డైరెక్టర్ కావడానికే ఇష్టపడుతాను అని గాయత్రి గుప్తా చెప్పింది. గాయత్రి చెప్పిన మాటలు ఆమె మాటల్లోనే.. వేషాల కోసం పడక గదిలోకి పిలిచే సంస్కృతి తెలుగు సినిమా పరిశ్రమలో ఉందని సెన్సేషనల్ కామెంట్స్ చేయడానికి ధైర్యం అవసరం లేదు. ఎందుకంటే ఆడపిల్ల ఇంట్లో నుంచి బయటకు రావడానికే ఎంతో ధైర్యం ఉండాలి. నిజాన్ని నిర్భయంగా చెప్పడానికి ధైర్యం ఉండాల్సిన అవసరం లేదు. సమాజం గురించి ఆలోచించను ద్వంద ప్రమాణాలున్న ఈ సొసైటీ గురించి ఆలోచించను. నేను అలా మాట్లాడినందుకు ఎలాంటి బాధలేదు. మరోసారి ఆలోచించను. నేను ఒకటి మాట్లాడితే సమాజం మరో విధంగా ప్రచారం చేస్తుంది. నేను నాలాగా ఉంటా పతివ్రతలా బట్టలు వేసుకొని చేయాలిన పనులన్ని చూస్తూ నీతులు చెబుతుంటారు. అలాంటి వారిని చూసి నన్ను చూస్తే ఏంటిరా ఈ పిల్లా తేడాగా ఉంది. ఈ డ్రెస్సింగ్ ఏమిటి అని అనుకొంటారు. నేను నాలాగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను. స్లీవ్‌లెస్‌లో వచ్చి ఇంటర్వ్యూ ఇస్తే అదేంటి అలా వచ్చింది అనే మాటలకు నాకు వినిపించాయి. ఒక్కసారి భయపడితే ఇక అంతే జీవితంలో భయపడితే నీవు చనిపోయినట్టే. దేనిని ఎదురించలేం. జో డర్ గయా ఓ మర్ గయా అని మా అమ్మ చెబుతుంది. అందుకే నేను దేనికి భయపడను. సభ్య సమాజంలో ఎందరో అమ్మాయిలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. గుర్తింపు కోసం పాకులాడను నాకు సమాజంలో గుర్తించబడాలి అనే కోరిక లేదు. నేను చేస్తున్న పని నాకు సంతృప్తిని ఇస్తుందా లేదా అని చూసుకొంటాను. గత పదేళ్లుగా సినిమా పరిశ్రమలో ఉన్నా నాకు గుర్తింపు రాలేదనే భయం లేదు. నేను మాట్లాడిన మాటల వల్ల సినిమా అవకాశాల తగ్గిపోతాయని అనుకొను. ఎందుకంటే నేను ఎవరిని ఇబ్బంది పెట్టలేదు. ఎవరిని టార్గెట్ చేయలేదు. అబ్బాయిలతోనే ఎక్కువ నాకు అమ్మాయిల కంటే అబ్బాయిలే నాకు ఎక్కువ మంది ఫ్రెండ్స్ ఉన్నారు. మహిళల సమస్యలపై పోరాడే విషయంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. సోషల్ సర్వీస్ చేయాలని ఉన్నా నాకు అంత శక్తి లేదు. బూతులు మాట్లాడుతానంటే నేను బూతులు మాట్లాడుతాననే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ అలా మాట్లాడటం తప్పే అయితే నన్ను చాలా మంది అభిమానించరు. ఎంతో మంది అమ్మాయిలు నిన్ను చూసి స్ఫూర్తి పొందుతున్నాం అని చెబుతున్నారు. నా వ్యక్తిత్వం, నా మాటతీరు నచ్చకపోతే అలా మెసేజ్‌లు పంపరు. నాకు అందుకే బూతుల మీద రెస్పెక్ట్ ఏర్పడింది. బూతులు తిడితే ఎమోషనల్‌గా ధైర్యమిస్తుంది. లైఫ్‌లో చాలా బ్రేకప్స్ ముక్కుసూటిగా వ్యవహరించడం వల్లే నా లైఫ్‌లో అనేక బ్రేకప్స్ జరిగాయి. నా మనసులో ఒకటుంటే మరొకటి మాట్లాడను. బ్రేకప్ తర్వాత ఓ సారి డిప్రెషన్‌లోకి వెళ్లి నేను చేయి కోసుకొన్నాను. అప్పుడు నా పరిస్థితి చాలా గందరగోళంలో ఉన్నప్పుడు నాకు నైతికంగా ఎవరూ మద్దతు ఇవ్వలేదు. నాకు పెళ్లి అంటే భయం పెళ్లి, సంసారం అంటే నాకు భయం. నా కుక్క పిల్లకు జ్వరం వస్తే నేను తట్టుకోలేకపోయాను. అలాంటిది నా పిల్లలకు ఏమైనా అయితే నేను తట్టుకోలేను. నన్ను నన్నుగా ప్రేమించే వారుంటే వారికి దగ్గరవుతాను. అంతేగానీ సోకాల్డ్‌గా ఉండే వ్యక్తులు చూస్తే అసహ్యమేస్తున్నది. సమాజంలో మీడియా కూడా సమాజంలో మీడియా శక్తిమంతమైనది. ఓ టెలివిజన్ ఛానెల్‌లో మాట్లాడితే వారు మరో రకంగా ప్రసారం చేశారు. నేను చెప్పినదానికి భిన్నంగా ప్రసారం చేశారు. దాంతో సానుకూల పరిస్థితులన్నీ ప్రతికూలంగా మారాయి. మీడియా అలా పక్షపాతంగా వ్యవహరించకూడదు.

## కొరటాలకు ఏమైంది?



స్క్రిప్ట్ పక్కాగా ఓకె అనుకున్న తర్వాతే సెట్స్ పైకి వెళ్లే దర్శకులు కొందరైతే.. సెట్స్ లోనే సందర్భానికి తగ్గట్లు సీన్స్ మార్చేసేవాళ్లు మరికొందరు. ఈ రెండు కాక.. తీసిన సీన్స్ రీషూట్ చేసే దర్శకులూ ఉన్నారు. కారణం క్లారిటీ లేకపోవడమే. దర్శకుడు కొరటాల శివ ఇప్పుడిదే సమస్యను ఎదుర్కొంటున్నారట. స్క్రిప్ట్‌లో ఉన్న లోపాలో!.. లేక అనుకున్న విధంగా రాలేదో! తెలియదు కానీ.. మొత్తానికి 'భరత్ అనే నేను'లో కొన్ని సీన్స్ రీషూట్ చేయడానికి సిద్దమైపోయారట. ఫిలిం నగర్ వర్గాల్లో ఇప్పుడిదో హాట్ టాపిక్. కథానుగుణంగా ఇటీవల తెరకెక్కించిన అసెంబ్లీ సన్నివేశాలు కొరటాలకు నచ్చలేదట. రషెస్ చూశాక.. ఆ సీన్స్‌లో 'లీడర్' సినిమా ఛాయలు కనిపించడంతో.. వెంటనే స్క్రిప్టులో మార్పులు చేసే పనిలో నిమగ్నమయ్యాడట. స్క్రిప్టులో మార్పులు కథలో కీలకంగా ఉండే ఈ సీన్స్‌పై వేరే సినిమాల ఛాయలు కనిపించకుండా కొరటాల జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. ఈ క్రమంలోనే కొన్ని సీన్స్ రీషూట్ చేసేందుకు సిద్దమైపోయాడట. అయితే ఈసారి స్క్రిప్టులో ఆయన ఎలాంటి మార్పులు చేసి సీన్స్ తెరకెక్కించబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. క్లారిటీ మిస్ అయిందా?: రీషూట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్నకు.. కొరటాల క్లారిటీ మిస్ అయ్యాడేమో? అన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. స్క్రిప్ట్ ముందే పక్కాగా రాసుకోకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడీ సమస్యను కొరటాల ఎలా గట్టెక్కుతాడో చూడాలి. మహేష్‌కు టెన్షన్: బ్రహ్మోత్సవం, స్పైడర్ ఫ్లాప్స్ తర్వాత చేస్తున్న చిత్రం కావడంతో.. మహేష్ ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలనే ఆలోచనలో ఉన్నారు. కానీ కొరటాల శివ రీషూట్ వ్యవహారం ఆయన్ను కూడా టెన్షన్ పెట్టేదిగా మారిందంటున్నారు. నిర్మాతలకు భారమే: కొరటాల శివ రీషూట్స్ వ్యవహారం నిర్మాతలకు పెద్ద ఇబ్బందిగా మారింది. రీషూట్స్ కారణంగా నిర్మాణ వ్యయం పెరగడంతో పాటు సినిమా మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# నేను వస్తే పరిస్థితి మరోలా ఉంటుంది..

## పెందుర్తి ఘటనపై స్పందించిన పవన్ .. ప్రభుత్వం విచారణ జరిపించాలి



హైదరాబాద్: విశాఖపట్నంలోని పెందుర్తి మండలంలో ఇటీవల ఓ ఎస్సీ మహిళపై ఓ రాజకీయ పార్టీ కార్యకర్తలు అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ వరుస ట్వీట్లు చేశారు. ఈ సందర్భంగా గతంలో దళితులపై జరిగిన ఘటనలను పవన్ గుర్తుచేశారు.

విశాఖపట్నంలో ఎస్సీ మహిళపై దాడి ఘటన గురించి విని తీవ్రంగా కలత చెందాను. దీనిపై ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు వివరణ కోరుతున్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేక సంకేతాల వెళ్తాయి. గతంలో కారంచేడు, చుండూరు ఘటనల్లోనూ ఇలాగే జరిగింది. ఇది చాలా సున్నితమైన వివాదం. దీనికి ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలి. రోహిత్ వేముల ఘటనను గుర్తుతెచ్చుకోండి. అది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అందుకే ఇలాంటి ఘటనల్లో అధికారులు చూస్తూ ఉండిపోకూడదు అని పవన్ చెప్పుకొచ్చారు.

**నేను వస్తే పరిస్థితి మరోలా ఉంటుంది..**

పట్టపగలు అందరూ చూస్తుండగానే ఓ మహిళను నిస్సహాయురాలిని చేసి కొంతమంది వ్యక్తులు దాడి చేశారు. ఆమె ఏ వర్గానికి చెందిన మహిళ అయినా.. అక్కడ దాడికి కారణం ఏదైనా.. అలా చేయడం మాత్రం న్యాయం కాదు. నేను నేరుగా ఈ విషయంలో జోక్యం చేసుకుంటే అధికారులపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. అందుకే అలా జరగకుండా బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడండి. ఇలాంటి ఘటనల్లో నేరం ఒక్కరు చేశారా? లేదా ఎక్కువ మంది చేశారా? అనేది ఎవరూ చూడరు. ఇది వర్గ ఘర్షణలకు దారితీస్తుంది అని పవన్ తెలిపారు. ప్రభుత్వం, అధికారులతో పాటు బాధిత మహిళ తరపున కుల పెద్దలు కూడా ఈ వివాదంపై శాంతియుత పరిష్కారం చూపాలని కోరారు.

ఈ సందర్భంగా మీడియా గురించి పవన్ మాట్లాడారు. ఈ ఘటనలను మీడియా సెన్సేషనల్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విన్నవించారు. విశాఖపట్నం పోలీసు కమిషనర్, కలెక్టర్ బాధితురాలికి అండగా ఉంటూ ఆమెకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు. త్వరలోనే జనసేన కార్యకర్తలు విశాఖ వెళ్లి బాధిత మహిళను పరామర్శిస్తారని చెప్పారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే.. అసెంబ్లీలో అధికార తెదేపా-భాజపా, ప్రతిపక్ష వైకాపా విమర్శలకు పోకుండా చర్చలు జరపాలని పవన్ ట్వీట్లు చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యే నియోజకవర్గంలో జగన్



అనంతపురం: జిల్లాలో పాదయాత్రను కొనసాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కదిరి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోకి ప్రవేశించారు. ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల మీదుగా జగన్ కదిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి ఎంటర్ అయ్యారు. ఇక్కడికి జగన్ పాదయాత్ర 42వ రోజుపూరి ్తచేసుకుంది. పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలంలో జగన్ పాదయాత్ర ఉదయం ప్రారంభం అయి, అనంతరం కదిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి ప్రవేశించింది.

ఇక్కడ నుంచి గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అత్తార్ చాంద్ బాషా విజయం సాధించారు. అయితే ఆయన తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించారు. తెలుగుదేశం నేతగా కొనసాగుతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గం పరిధిలో జగన్ పాదయాత్ర ఆసక్తిదాయకంగా మారింది. చాంద్ బాషా వైకాపాను వీడి వెళ్లి వెళ్లిన అనంతరం ఇక్కడ పీవీ సిద్ధారెడ్డి వైకాపా ఇన్ చార్జిగా ఉన్నారు.

# చంద్రన్న బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## 37వ వార్డు టిడిపి అధ్యక్షుడు గంకల



మాధవధార : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అన్నారు. శనివారం క్రిస్‌మస్ చంద్రన్న కానుకను ఆయన చౌకధర దుకాణంలో వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల చంద్రన్న కానుకను సద్వినియోగం పరుచుకోవాలని అన్నారు. ఈ సరుకులను తమ వార్డులో ప్రజలకు అందేలా చుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో మహిళాలు పాల్గొన్నారు.

**చంద్రన్న బీమా అందజేత..**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన చంద్రన్న బీమా బాండ్లును శనివారం 37వ వార్డులో ఉన్న ప్రజలకు ఇంటింటికి వెళ్లి 37వ వార్డు అధ్యక్షులు గంకల అప్పారావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా ద్వారా ప్రజలకు అనేక సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఇటువంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంతరిక్ష పరిశోధనా విభాగంలో గీతం ఎమ్ఓయు



సాగర్‌నగర్: భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగానికి అనుబంధంగా పంజాబ్‌లోని మోహాలీలో ఏర్పాటయిన సెమీ-కండక్టర్ ప్రయోగశాలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో సెమీ కండక్టర్ ప్రయోగశాల డిజైన్ ప్రోసెస్ గ్రూప్ శనివారం అవగాహనా ఒప్పందంపూ సంతకాలు చేసింది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, సెమీ కండక్టర్ ప్రయోగశాల డిజైన్ ప్రోసెస్ గ్రూప్ అధిపతి హెచ్‌ఎస్ జతన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

ఈ సందర్భంగా సెమీకండక్డర్ ప్రయోగశాల డిజైన్ ప్రొసెస్ గ్రూప్ అధిపతి హెచ్‌ఎస్ జతన మాట్లాడుతూ భారత అంతరిక్ష విభాగానికి అనుబంధంగా గల తమ ప్రయోగశాల దేశ శాస్త్ర సాంకేతిక అవసరాలకు అవసరమై మైక్రోఎలక్ట్రానిక్స్‌పై పరిశోధనలు చేపడుతోందని తెలిపారు. డిజైనింగ్, ఫాబ్రికేషన్, ప్యాకేజింగ్, టెస్టింగ్ నుంచి నాణ్యతా ప్రమాణాల పరీక్షల వరకు అనుమౌలిక సదుపాయాలు తమ ప్రయోగశాలలో ఉన్నాయని వెల్లడించారు. మైక్రో ఎలక్ట్రానిక్స్‌లో పరిశోధనలకు గీతంతో కలిసి అధ్యయనాలు చేపడతామన్నారు. గీతం విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులో భాగంగా చేపట్టే ప్రాజెక్టులకు తమ సహకారం అందిస్తామని, అలాగే తమశాస్త్రవేత్తలు గీతంలో గెస్ట్ లెక్చర్‌లుగా అతిధి ప్రసంగాలకు హాజరవుతారని వెల్లడించారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ తాము ఇప్పటికే దేశ రక్షణ విభాగల (డిఆర్‌డిఓ) తో పాటు ఎన్ఎస్‌టిఎల్, బార్క్, స్టీల్‌ప్లాంట్, ఇండియాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వంటి ప్రఖ్యాత సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రాధానత పెరుగుతున్న నేపథ్యంలో సెమీ కండక్టర్ ప్రయోగశాలతో పరిశోధనా భాగస్వామ్యం గీతంకు ప్రయోజనకరంగా నిలవగలదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ఇసిఇ విభాగం అధిపతి డాక్టర్ వై.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికా పర్యటనకు

# భారత జట్టు ప్రకటన

## అశ్విన్, జడేజాకు మరోసారి నిరాశ





ముంబయి: దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే భారత వన్డే జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ నేత ృత్వంలోని సెలక్షన్ కమిటీ 17 మందితో కూడిన జట్టును ఎంపిక చేసింది. మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ కేదార్‌జాదవ్, బౌలర్ శార్దూల్ ఠాకూర్‌కు తాజా జట్టులో చోటు దక్కింది. అశ్విన్, జడేజాకు మరోసారి నిరాశ ఎదురైంది. ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలో జరిగే ఆరు వన్డేల సిరీస్‌లో ఈ జట్టు తలపడనుంది.

జట్టు వివరాలు: విరాట్ కోహ్లీ(కెప్టెన్), రోహిత్ శర్మ(వైస్ కెప్టెన్), శిఖర్ ధావన్, అజింక్య రహానె, శ్రేయస్ అయ్యర్, మనీష్‌పాండే, కేదార్ జాదవ్, దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోనీ(వికెట్ కీపర్), అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమి, శార్దూల్ ఠాకూర్



విశాఖ నగర డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్ శనివారం కంచరపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఇటీవల కాలంలో ఆయన రేంజ్ డీఐజీగా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న శ్రీదేవి న్యూస్ ఛానల్ (ఎస్‌డివి) చైర్మన్ ఇసుకపల్లి రామకృష్ణం రాజు కంచరపాలెం పోలీసు స్టేషన్‌లో డీసీపీ రవికుమార్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పోదన్నతులు పొందాలని రామకృష్ణంరాజు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com